## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!

సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

నిరంతర వార్తా ప్రవాహం

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి: 03 సంచిక : 12 మంగళవారం, ఏప్రిల్ 16, 2024 RNI NO: APTEL16151 పేజీలు : 8


## బీజేపీకి బీఆర్ఎస్ తాకట్టు: సీఎం రేవంత్

**బిడ్డకు బెయిల్ కోసం కేసీఆర్ సుపారీ తీసుకున్నారు .. నారాయణపేట జనజాతర సభలో సీఎం రేవంత్‌రెడ్డి**

**5 స్థానాల్లో కాంగ్రెస్‌ను అడ్డుకుని బీజేపీని గెలిపించేందుకు కుతంత్రాలు**

**ఎస్సీ వర్గీకరణ చట్టం చేసే బాధ్యతను కాంగ్రెస్ తీసుకుంటుందని వెల్లడి**

మహబూబ్‌నగర్: "బీఆర్ఎస్‌ను ఆ పార్టీ అధినేత కేసీఆర్ ప్రధాని మోదీకి తాకట్టు పెట్టారు. కవితకు బెయిల్ వచ్చేందుకు కోసమని కాంగ్రెస్‌ను ఓడించేలా చీకటి ఒప్పందం చేసుకున్నారు. మహబూబ్‌నగర్, చేవెళ్ల, మల్కాజిగిరి, భువనగిరి, జహీరాబాద్ లోక్‌సభ సీట్లలో బీజేపీని గెలిపించేందుకు సుపారీ తీసుకున్నారు. బీఆర్ఎస్‌ను బొందపెట్టి, తెలంగాణ ఆత్మగౌరవాన్ని మోదీ కాళ్ల వద్ద తాకట్టు పెట్టారు.." అని టీపీసీసీ చీఫ్, ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి ఆరోపించారు. సోమవారం ఆయన నారాయణపేట జిల్లా కేంద్రంలో నిర్వహించిన కాంగ్రెస్ జన జాతర సభలో మాట్లాడారు. వివరాలు ఆయన మాటల్లోనే..

"లక్షలాది మంది కార్యకర్తలు, ఇతర పార్టీల నేతలు జైలుకు పోయినా కేసీఆర్‌కు దుఖం రాలేదు. నా బిడ్డ లగ్గం ఉన్నా నన్ను వదలకుండా జైల్లో పెట్టించారు. అప్పుడు కూడా ఆయనకు బాధ కలగలేదు. కానీ ఆయన బిడ్డ జైలుకు పోగానే మోదీ దగ్గర తెలంగాణను తాకట్టు పెట్టారు. ఇది తెలంగాణ ఆత్మ గౌరవానికి మంచిదా? బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు ఆత్మ పరిశీలన చేసుకోవాలి.

**ఆ 5 స్థానాల్లో కాంగ్రెస్ గెలుపు ఖాయమని తెలిసి..**

పాలమూరులో బీజేపీకి ఓట్లు వేయాలంటూ బీఆర్ఎస్ నాయకులు సొంత పార్టీ కార్యకర్తలకు చెప్తున్నారు. చేవెళ్లలోనూ బీఆర్ఎస్ లీడర్లను బీజేపీకి లొంగిపొమ్మంటున్నారు. భువనగిరి, మల్కాజ్‌గిరి, జహీరాబాద్, చేవెళ్ల, మహబూబ్‌నగర్ పార్లమెంట్ స్థానాల్లో కాంగ్రెస్ గెలుపు ఖాయం. ఈ స్థానాల్లో కాంగ్రెస్‌ను దెబ్బతీస్తే.. రేవంత్‌ను దెబ్బతీయొచ్చనే ఆలోచన చేస్తున్నారు. నా మీద కోపముంటే నాతో కొట్లాడండి.. మా కార్యకర్తలతో కొట్లాడండి.. మేం తప్పు చేస్తే ప్రజలకు చెప్పండి. వంద రోజుల్లోనే నన్ను గద్దె దించాలని అంటున్న కేసీఆర్.. పదేళ్లుగా గద్దె మీద ఉన్న మోదీని ఎందుకు గద్దె దించాలని అనట్లేదు?

**ముదిరాజ్ బిడ్డను మంత్రి చేస్తాం..**

బలహీన వర్గాలకు చట్టసభల్లో అవకాశాలు కల్పించింది కాంగ్రెస్ పార్టీనే. రజకబిడ్డ అయిన వీర్లపల్లిని, ముదిరాజ్ బిడ్డ శ్రీహరిలకు ఎమ్మెల్యే టికెట్లు ఇచ్చి అసెంబ్లీకి పంపించాం. తెలంగాణలో 10 శాతం ఉన్న ముదిరాజ్‌లను కేసీఆర్ విస్మరించారు. కానీ కాంగ్రెస్ ముదిరాజ్ బిడ్డను ఎమ్మెల్యే చేయడంతోపాటు మెదక్ ఎంపీ అభ్యర్థిగా నీలం మధు ముదిరాజ్‌కు అవకాశం కల్పించాం. మెదక్‌లో నీలం మధును, మహబూబ్‌నగర్‌లో వంశీచంద్‌రెడ్డిని గెలిపించాలి. ముదిరాజ్‌లను బీసీ-డీ నుంచి బీసీ%-%ఏకు మార్చడంపై సుప్రీంకోర్టులో కేసు నడుస్తోంది. కేసీఆర్ నిర్లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం సుప్రీంకోర్టులో



బలమైన వాదనలు వినిపించకపోవడం వల్లే లక్షలాది ముదిరాజ్ బిడ్డలకు ఉద్యోగాల్లో అన్యాయం జరిగింది. ఇప్పటికైనా బీసీ-డీ నుంచి బీసీ-ఏకు మార్చాలంటే.. మంచి వకీళ్లను పెట్టి మీ వాదన బలంగా వినిపించాలంటే వంశీచంద్‌రెడ్డిని గెలిపించాలి. తెలంగాణలో 14 ఎంపీ సీట్లు గెలిపిస్తే ఆగస్టు 15లోపు ముదిరాజ్ బిడ్డను మంత్రిని చేసే బాధ్యత నాది.

**పాలమూరులో డీకే అరుణ కుట్రలు..**

డీకే అరుణ బీజేపీ ముసుగులో బీఆర్ఎస్‌తో కుమ్మక్కై రేవంత్‌రెడ్డిని పడగొట్టాలని.. బలహీనం చేసి, పాలమూరును ఎండబెట్టాలని ప్రయత్నం చేస్తున్నారు. మేం కురుమ యాదవులకు చట్టసభల్లో ప్రాతినిధ్యం కల్పించాలని గద్వాలలో సరితకు టికెట్ ఇస్తే.. గద్వాల కోటలో కుట్రలు చేశారు. అరుణ నాయకత్వంలో బీజేపీ ఓట్లు బీఆర్ఎస్‌కు వేయించి ఓడగొట్టారు. సరిత గెలిస్తే మంత్రి అయ్యేవారు. అరుణ రాజకీయాలతో ఆ సామాజిక వర్గానికి అన్యాయం జరిగింది. ఆనాడు బీజేపీ వాళ్లు బీఆర్ఎస్‌కు.. ఇప్పుడు బీఆర్ఎస్ వాళ్లు బీజేపీకి ఓట్లు వేసేలా కుమ్మక్కు రాజకీయాలు చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాలి.." అని రేవంత్ సూచించారు. ఈ సభలో ఎమ్మెల్యేలు పర్ణికారెడ్డి, వాకిటి శ్రీహరి, వీర్లపల్లి శంకర్, యెన్నం శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## వాళ్లు వెళ్లినంత మాత్రాన పార్టీకి నష్టం లేదు: కేటీఆర్

పెద్దపల్లి: వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో పెద్దపల్లిలో భారీ మెజారిటీతో గెలుస్తున్నామన్నారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. వరంగల్‌లో వంద శాతం విజయం బీఆర్ఎస్‌దేనని ధీమా వ్యక్తం చేశారు. వరంగల్‌తో పాటు పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని ముఖ్య నేతలతో కేటీఆర్ సోమవారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇటు కాంగ్రెస్‌కు.. అటు బీజేపీకి రాష్ట్రంలో ఒకేసారి ఎదురుదెబ్బ తగలబోతోందని అన్నారు. అధికార కాంగ్రెస్‌పై ప్రజాగ్రహం పెరుగుతోందని తెలిపారు. తెలంగాణలో ఓట్లు అడిగే హక్కు బీజేపీకి లేదని విమర్శించారు. వరంగల్‌లో చివరి క్షణంలో కడియం శ్రీహరి కుటుంబం పార్టీకి మోసం చేసిన వ్యవహారంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతుందని అన్నారు కొందరు నాయకులు వలస వెళ్లినంత మాత్రాన ఎలాంటి నష్టం లేదని, ప్రజలంతా బీఆర్ఎస్ వెంటే ఉన్నారని స్పష్టం చేశారు. వరంగల్ నుంచి బీఆర్ఎస్ తరపున బరిలోకి దిగిన డాక్టర్ మారేపల్లి సుధీర్ కుమార్ అభ్యర్థిత్వంపై ప్రజల నుంచి మంచి స్పందన వస్తోందన్నారు. అందరి ఏకాభిప్రాయంతో అభ్యర్థి ఎంపిక జరిగిందని తెలిపారు. 2001 నుంచి కేసీఆర్‌తో కలిసి నడిచిన సుధీర్ కుమార్ గెలుపు కోసం కలిసికట్టుగా పనిచేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. చైతన్యానికి ప్రతీకైన వరంగల్ ప్రజలు బీఆర్ఎస్‌ను గెలిపించడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు.



## ప్రతీ ధాన్యం గింజను కొనుగోలు చేస్తాం: ఉత్తమ్

ప్రతీ ధాన్యం గింజను తాము కొనుగోలు చేస్తామని... ఇది కాంగ్రెస్ హామీ అని, రైతులు ఎవరూ కూ డా తక్కువ ధరకు అమ్ముకోవద్దని మంత్రి ఉత్తమ్ కుమా ర్ రెడ్డి అన్నారు. సోమవారం ఆయన మీడియాతో మా ట్లాడుతూ... ధాన్యం కొనుగోలు కేంద్రాలను గత ప్రభు త్వం కంటే తాము ఎక్కువగా ఏర్పాటు చేశామన్నారు. తెలంగాణలో ధాన్యం కొనుగోలు విషయంలో రైతులు నష్టపోతున్నారని విపక్షాలు ఆరోపిస్తున్నాయని... కానీ అందులో ఎలాంటి వాస్తవం లేదన్నారు. ధాన్యం కొనుగోలుతో పాటు రేషన్ సరఫరా కూడా సమర్ధవంతంగా సాగుతోందన్నారు. వ్యవసాయం విషయంలో లాభనష్టాలను చూసుకోకుండా రైతులను ఆదుకోవడమే తమ ప్రభుత్వం లక్ష్యమన్నారు. గత ఏడాది రాష్ట్రంలో 7,039 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామని, ఇప్పుడు 7,149 ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఇప్పటికే 6,619 కేంద్రాలను ప్రారంభించినట్లు చెప్పారు. కొన్నిచోట్ల ట్రేడర్లు కనీస మద్దతు ధర కంటే ఎక్కువకు కొనుగోలు చేస్తున్నారన్నారు. కొనుగోలు కేంద్రాల నుంచి రైస్ మిల్లులకు వెంటనే రవాణా చేసేలా తాము ఆదేశాలు ఇచ్చామని తెలిపారు. ధాన్యానికి సంబంధించిన డబ్బులు బ్యాంకుల ద్వారా సాధ్యమైనంత త్వరగా చెల్లించేలా చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. లోక్ సభ ఎన్నికల్లో ఇండియా కూటమి 272కు పైగా సీట్లు గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. జూన్ 9న రాహుల్ గాంధీ ప్రధానమంత్రిగా ప్రమాణ స్వీకారం చేస్తారన్నారు.

## ఆ దెబ్బ కణతకు, కంటికి తగల్లేదు... నాకోసం దేవుడు ఇంకా పెద్ద స్క్రిప్టే రాశాడనిపిస్తోంది: సీఎం జగన్

ఏపీ సీఎం జగన్ ఇవాళ కృష్ణా జిల్లా గుడివాడలో మేమంతా సిద్ధం సభకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ, ఇవాళ గుడివాడలో మహా సముద్రం కనిపిస్తోందని, మే 13న జరగబోయే ఎన్నికల్లో ప్రజా ప్రభుత్వం పక్షాన నిలిచే జన సముద్రం ఇది అని అభివర్ణించారు. మీ బిడ్డ జగన్ రెండు చేతులు జోడించి పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాడు. పేదల భవిష్యత్ కొరకు, పథకాలన్నీ కాపాడుకునేందుకు, పథకాలను కొనసాగించేందుకు సమరశంఖం పూరిద్దామా? పెత్తందార్లతో యుద్ధానికి మీరంతా సిద్ధమేనా? అంటూ తనదైన శైలిలో ప్రసంగం ప్రారంభించారు.



"ఇప్పటివరకు ప్రజా సంక్షేమం కోసం 130 సార్లు బటన్ నొక్కాం. మే 13న జరిగే ఎన్నికల్లో మన ప్రభుత్వం కోసం మీరు ఫ్యాన్ మీద రెండు బటన్లు నొక్కండి. మరో 100 మందికి చెప్పి నొక్కించండి. మీరంతా స్టార్ క్యాంపెయినర్లుగా ఉండడానికి మీరంతా సిద్ధమేనా? ఇక్కడున్నది మంచి చేశాను అని ధైర్యంగా చెప్పుకోగలిగిన ఒక్క జగన్ మాత్రమే. గతంలో ఏ మంచినీ చేయని, ఏ పేదను ఆదుకోని... మోసాలే అలవాటుగా పెట్టుకున్న 10 మంది కుట్రదారులు అవతలి వైపు ఉన్నారు. ఒక్క మీ జగన్ మీద ఒక చంద్రబాబు, ఇక ఈనాడు, ఒక ఆంధ్రజ్యోతి, ఒక టీవీ5, ఒక దత్తపుత్రుడు, ఒక బీజేపీ, ఒక కాంగ్రెస్... ఇవన్నీ సరిపోవంటూ కుట్రలు, మోసాలు! కుటిల పద్మవ్యూహంలో బాణాలు సంధిస్తోంది ఒక్క జగన్ మీద... మీకు మంచి చేసిన మీ బిడ్డ మీద. అయినా మీ బిడ్డ అదరడు... బెదరడు. ప్రజలు అనే శ్రీకృష్ణుడి అండ ఉన్న అర్జునుడు మీ బిడ్డ. చేసిన మంచి మీద, ఆ దేవుడి మీద నమ్మకం ఉంది కాబట్టి... అర్జునుడి మీద ఒక బాణం వేసినంత మాత్రాన కురుక్షేత్ర యుద్ధాన్ని కౌరవులు గెలిచినట్టు కాదు... జగన్ మీద ఒక రాయి విసిరినంత మాత్రాన జరగబోయే ఎన్నికల కురుక్షేత్రంలో ఆ దుష్ట చతుష్టయం ఓటమిని, మన ప్రజల గెలుపును ఎవ్వరూ ఆపలేరు. ఇలాంటి దాడులతో నా సంకల్పం ఎట్టి పరిస్థితుల్లోనూ చెక్కుచెదరదు. ఈస్థాయికి వాళ్లు అంతగా దిగజారారు అంటే విజయానికి మనం అంత చేరువగా ఉన్నామని, విజయానికి వారు అంత దూరంగా ఉన్నారని అర్థం. ఈ తాటాకు చప్పుళ్లకు మీ బిడ్డ అదరడు, బెదరడు. ప్రజలకు సేవ చేయాలన్న నా సంకల్పం మరింత పెరుగుతుందే తప్ప ఎంతమాత్రం తగ్గదు. నా నుదుటిపై వారు చేసిన గాయం కణతకు తగల్లేదు, కంటికి తగల్లేదు. అంటే... మీ బిడ్డ విషయంలో దేవుడు ఇంకా పెద్ద స్క్రిప్టే రాశాడని దానర్థం. నా నుదుటి మీద వారు చేసిన గాయం బహుశా మరో 10 రోజుల్లో తగ్గిపోతుందేమో కానీ... గతంలో చంద్రబాబు రైతులకు, అక్కచెల్లెమ్మలకు, నిరుద్యోగులకు, వివిధ సామాజిక వర్గాలకు చేసిన గాయాలను ప్రజలు అంత తేలిగ్గా మర్చిపోరు. గాయపర్చడం, మోసాలు చేయడం, కుట్రలు చేయడం చంద్రబాబు నైజం అయితే... మీ ఇంటింటికీ మంచి చేయడం మీ బిడ్డ నైజం. ఈ కూటమి నాయకుడు చంద్రబాబు 30 ఏళ్ల ఫిలాసఫీ ఒక్కసారి గమనిస్తే... పేదలకు ఏ మంచి చేయొద్దు అనేదే చంద్రబాబు ఫిలాసఫీ. రైతులకు ఉచిత విద్యుత్ ఇవ్వొద్దన్నది ఎవరు? ఉచిత విద్యుత్ ఇస్తే ఆ తీగలపై బట్టలు ఆరేసుకోవచ్చని ఎవరు చెప్పారు?... ఈ బాబే. కిలో బియ్యం రూ. 2కే ఇచ్చిన ఎన్టీఆర్ ను దించేసి కిలో బియ్యం రూ. 5. 25కి పెంచింది ఎవరు? అది కూడా ఈ బాబే. ప్రభుత్వ ఉద్యోగాలు ఇవ్వొద్దన్నది ఎవరు... ఆ దౌర్భాగ్యం కూడా ఈ బాబే. ప్రభుత్వ స్కూళ్లలో ఇంగ్లీషు మీడియం వద్దన్నది, ప్రభుత్వ బడులను పాడుపెట్టినది ఎవరు? అది కూడా ఈ బాబే. పేదలకు ఇళ్ల స్థలాలు ఇస్తుంటే... కులాల మధ్య సమతుల్యం దెబ్బతింటుందని పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వనివ్వకుండా కోర్టులకు వెళ్లి కేసులు వేసింది ఎవరు? అది కూడా ఈ బాబే. తాను ముఖ్యమంత్రిగా ఉంటూ ఎస్సీలు, బీసీలను అవహేళన చేసిన వ్యక్తి ఎవరు? అది కూడా ఈ బాబే. విడగొట్టిన రాష్ట్రానికి ప్రత్యేక హోదా వద్దు అన్నది ఎవరు? ప్రత్యేక హోదా ఏమైనా సంజీవనా? అన్నది ఎవరు? ప్రత్యేక హోదాను తాకట్టు పెట్టినది ఎవరు? అది కూడా ఈ చంద్రబాబే.



## రాయో, వస్తువో తగిలినప్పుడు అది అక్కడ ఉండాలి కదా... తగిలి మాయం అయిందా?: చంద్రబాబు

టీడీపీ అధినేత చంద్రబాబు శ్రీకాకుళం జిల్లా పలాసలో ప్రజాగళం సభకు హాజరయ్యారు. తన ప్రసంగాన్ని సర్దార్ గౌతు లచ్చన్న ప్రస్తావనతో ప్రారంభించారు. సర్దార్ గౌతు లచ్చన్న ఒక స్వాతంత్ర్య సమర యోధుడే కాకుండా, ప్రజల కోసం, రైతుల కోసం ఆ రోజుల్లోనే శ్రీకాకుళం నుంచి చెన్నైకి రైతు మార్చ్ నిర్వహించిన మహానాయకుడు అని కీర్తించారు. తాను 1978లో ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు గౌతు లచ్చన్న కూడా ఎమ్మెల్యేగా ఉన్నారని, ఆయన పట్టుదల తనను ఆకట్టుకునేదని వివరించారు. ఎప్పుడూ విశ్రమించకుండా, పేదల కోసం నిరంతరం పోరాడిన వ్యక్తి గౌతు లచ్చన్న అని స్పష్టం చేశారు. ఆయన కుమారుడిగా గౌతు శివాజీ ఈ నియోజకవర్గానికి ఎనలేని సేవలందించారని, అలాంటి కుటుంబం నుంచి వచ్చిన గౌతు శిరీష ఎన్నో అవమానాలు ఎదుర్కొందని అన్నారు. ఒక్కసారి ఎమ్మెల్యే అయినవారికే అన్ని తోకలు వస్తే, మూడు తరాలుగా రాజకీయాలు చేస్తున్నవారికి ఎంత పవర్ ఉండాలి? అని చంద్రబాబు వ్యాఖ్యానించారు. ఆ పవర్ ఉపయోగిస్తే వీళ్లు (వైసీపీ నేతలు) ఎంత? అది వీళ్ల తప్పు కాదు... పెద్ద సైకో చిన్న సైకోలను తయారుచేశాడని అన్నారు. ఇక, ఆనాడు కింజరాపు ఎర్రన్నాయుడికి కేంద్రమంత్రి పదవి ఇచ్చామని వెల్లడించారు. యువ ఎంపీ రామ్మోహన్ నాయుడు తండ్రికి తగిన బిడ్డ అని కొనియాడారు. రాష్ట్రంలో దొంగలుపడ్డారని, అందరం కలిసి కాపాడుకోవాలని చంద్రబాబు పిలుపునిచ్చారు. ఈ ఐదేళ్ల పాటు ప్రజలు అనేక బాధలు పడ్డారని వివరించారు. ఈ ప్రభుత్వాన్ని ఇంటికి పంపేందుకు జనసైనికులు కూడా సిద్ధమయ్యారని తెలిపారు.

# గ్రూప్- 1 పరీక్షలను సజావుగా నిర్వహించేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు చేపట్టాలి

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ ఏప్రిల్ 15 టి.ఎస్.పి.ఎస్.సి ద్వారా జూన్ లో నిర్వహించే గ్రూప్ 1 పరీక్షలను సజావుగా నిర్వహించడానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అధికారులను ఆదేశించారు .సోమవారం ఐ.డి.ఓ.సి లోని మినీ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టొప్పో, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎం.డేవిడ్, సంబంధిత అధికారులతో కలిసి టి.ఎస్.పి.ఎస్.సి గ్రూప్ %-% 1 పరీక్షల నిర్వహణ ఏర్పాట్ల పై సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ శాఖల వారీగా గ్రూప్.1 పరీక్షలకు ఏర్పాట్లను చేపట్టాలని అన్ని మౌలిక సదుపాయాలను కలిగి ఉన్న ప్రామాణిక పరీక్షా కేంద్రాలను గుర్తించాలని, అధికారులు ప్రతీ సెంటర్ ను క్షుణ్ణంగా పరిశీలించాలని అన్నారు. పరీక్షా కేంద్రాలకు ఫ్లయింగ్ స్క్వాడ్ తహశీల్దార్ లేదా సమాన క్యాడర్ గా సీనియర్ జిల్లా అధికారులను డిపార్ట్మెంటల్ అధికారులుగా నియమించేందుకు రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రతి ప్రాంతీయ కేంద్రానికి స్ట్రాంగ్ రూమ్‌ల నిర్వహణ, పరీక్షా మెటీరియల్ యొక్క రవాణా/పంపిణీ లో పరీక్షా కేంద్రాల పరిసరాల్లో 144 సెక్షన్ ఉత్తర్వుల జారీ , పరీక్ష రోజున 3 కి.మీ.ల రెడియస్ లో ఉన్న అన్ని జిరాక్స్ సెంటర్‌లను మూసివేసేందుకు చర్యలు, పరీక్షలకు హాజరు అయ్యే అభ్యర్థులకు బయోమెట్రిక్ హాజరుతో పరీక్షా హాలులోకి అనుమతించేందుకు హాల్‌లోకి ఎలక్ట్రానిక్ గాడ్జెట్‌లను తీసుకెళ్లకుండా నిరోధించడానికి పోలీసు శాఖ వారు పటిష్ట బందోబస్తు, భద్రతా చర్యలు ఏర్పాటు చేయాలని, ఆర్టీసీ శాఖ వారు పరీక్షా సెంటర్లకు పరీక్షల రోజున తగిన రవాణా ఏర్పాట్లను చేయాలని, ట్రాన్స్ కో అధికారులు పరీక్షా సమయంలో పరీక్షా కేంద్రాలలో నిరంతర విద్యుత్ సరఫరాకు చర్యలు చేపట్టాలని,



వైద్యాధికారులు అవసరమైన అత్యవసర వైద్య అవసరాలను అందించేందుకు తగిన ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ చెన్నయ్య, మహబూబాబాద్, తొర్రూరు ఆర్డీఓ లు అలివేలు, నరసింహారావు, సోషల్ వెల్ఫేర్ అధికారి శ్రీనివాస్, ఇంటర్మీడియేట్ అధికారి సత్యనారాయణ, ఆర్టీసి డిపో మేనేజర్ శివప్రసాద్, డి.ఈ.ఓ రామారావు, డి.ఎం.హెచ్.ఓ కళావతి బాయి, మహబూబాబాద్, తొర్రూరు ఎం.ఆర్.ఓ లు, పోస్టల్ అధికారులు, ఎలక్ట్రిసిటీ అధికారులు,పరీక్షల విభాగం సూపరింటెండెంట్ భద్రకాళీ, అనురాద, భరత్ తదితరులు పాల్గొన్నారు.

# భువనగిరి నియోజకవర్గ పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశానికి ముఖ్యఅతిధిగా హాజరైన:మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి





యాదాద్రి భువనగిరి జిల్లా ఏప్రిల్.15,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ భువనగిరి పట్టణంలోని శ్రీ సాయి కన్వెన్షన్ లో టిఆర్ఎస్ పార్టీ భువనగిరి నియోజకవర్గ పార్లమెంట్ ఎన్నికల సన్నాక సమావేశానికి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి సభా అధ్యక్షత వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి సూర్యపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్వర్ రెడ్డి హాజరై మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన 6 గ్యారంటీల హామీలను తుంగలో తొక్కి వంద రోజులు గడిచిన అమలు చేయకుండా రైతులను ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చారని బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్న పది సంవత్సరాలు ప్రజలకు రైతులకు త్రాగు సాగునీటి సమస్యలు కరెంటు కోతలు ఈనాడు ఎదుర్కోలేదని ఈ వందరోజుల కాంగ్రెస్ పాలనలో 200 మంది రైతులు బలవన్ మరణాలు కరెంటు షాక్ లు పాముకాటులకు మరణించారని ఈ కాంగ్రెస్ పార్టీ కల్లబొల్లి మాటలు నమ్మవద్దని బిఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేష్ కారు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని అలానే మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమికి గల కారణాలను సమీక్షిస్తూ ఈ పార్లమెంటు ఎన్నికల్లో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో నాయకులు కార్యకర్తలు శ్రమించి బిఆర్ఎస్ పార్టీని గెలిపించాలని ఆయన అన్నారు.మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి,రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర రెడ్డి మాట్లాడుతూ మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో దొంగలను నమ్ముకుని మోసపోయి ఓడిపోయామని ఇప్పుడు తమతో ఉన్న నాయకులు కార్యకర్తలు నిజమైన బిఆర్ఎస్ పార్టీ సైనికులని ఒక్కొక్క ఊరు నుండి వచ్చిన 20 మంది కార్యకర్తలు ఒక్కొక్కరు 100 మంది ఓటర్లతో సమానం అని ప్రతి ఒక్క కార్యకర్తని గుండెలో పెట్టుకొని కాపాడుకుంటామని ఏ కార్యకర్త కూడా ఆధర్య పడద్దని ఈ రానున్న పార్లమెంటు ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకి ఓటు వేసి అత్యధిక మెజార్టీతో క్యామ మల్లేష్ ని కష్టపడి గెలిపించుకుంటేనే రేపు జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో జెడ్పిటిసి,ఎంపిటిసి సర్పంచులు బిఆర్ఎస్ పార్టీ వాళ్లే గెలుస్తారని వారు అన్నారు.పార్లమెంట్ అభ్యర్థి క్యామ మల్లేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని నమ్ముకుని గెలిపించి ప్రజలు ఇప్పుడు చాలా బాధపడుతున్నారని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ సంతకాన్ని ఫోర్జరీ చేసిన వ్యక్తి తనపై పోటీకి నిలబడ్డాడని 6 గ్యారంటీలలో రెండు గ్యారెంటీలని అమలు చేశారని ఇంకా నాలుగు గ్యారంటీలని అమలు చేయడం చేతకాక సాకులు చెప్తున్నారని ఈ గ్యారంటీలు అన్ని అమలు కావాలంటే కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావాలని రేవంత్ రెడ్డి ఉన్నారని ఎద్దేవా చేశారు.కాంగ్రెస్ పార్టీని నమ్మి ఓటు వేసినందుకు ప్రజలను మోసం చేశారన్నారు.ఈ ఎన్నికల్లో తనకు ఓటు వేసి గెలిపిస్తే తమకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ ఒక అన్నలా తమ్ముడిలా మీతో కలిసి ముందుకు నడుస్తానని మీ అమూల్యమైన ఓటుని కారు గుర్తుపై వేసి తనను గెలిపించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో జెడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యేలు పైళ్ల శేఖర్ రెడ్డి,బూడిద బిక్షమయ్యగౌడ్,రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి,చెరుకు సుధాకర్,ఆకుల ప్రభాకర్,గాదె నరేందర్ రెడ్డి,జెడ్పిటిసి బీరు మల్లయ్య,ఎంపీపీలు ఎరుకల సుధాకర్ గౌడ్,మడుగుల ప్రభాకర్ రెడ్డి,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్లు,మాజీ జిల్లా రైతుబంధు అధ్యక్షులు కొలుపుల అమరేందర్,మాజీ మున్సిపల్ చైర్మన్ ఎనబోయిన ఆంజనేయులు,మాజీ జెడ్పిటిసి మోగ్గుళ్ళ శ్రీనివాస్,బీబీనగర్ మండల రై తు బంధు అధ్యక్షులు బొక్క జైపాల్ రెడ్డి,మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జనగాం పాండు,రాచమల్ల శ్రీనివాస్, తుమ్మల వెంకటరెడ్డి,వెంకటేశ్వర రెడ్డి చింతల సుదర్శన్ రెడ్డి,నీల ఓం ప్రకాష్,సీనియర్ నాయకులు పంజాల సతీష్ గౌడ్,సంకూరి నాగరాజు,బొర్ర రమేష్,మాద శంకర్,లక్ష్మీనారాయణ,డబ్బికర్ రాజేశ్వర్,గోడల బాలరాజు,పాశం మహేష్,వివిధ గ్రామాల ఎంపీటీసీలు,మాజీ సర్పంచులు, గ్రామ శాఖ అధ్యక్ష కార్యదర్శులు,బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైఎస్ఆర్ కార్యకర్తలు బహు జాగ్రత్తగా ఉండాలని.. ఆళ్ల నాని విన్నపం

జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా టౌన్ రిపోర్టర్ ఏప్రిల్ 15వచ్చే ఎన్నికలు పేదలకు, పెత్తందారులకు మధ్య జరుగుతున్నాయని ఏలూరు నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి, ఎమ్మెల్యే ఆళ్ల నాని తెలిపారు. శ్రీరామ్ నగర్ లోని సారధి గ్రాండ్ ఫంక్షన్ హాల్ లో వైసిపి ఏలూరు నగర అధ్యక్షులు బొద్దాని శ్రీనివాస్ అధ్యక్షతన సోమవారం జరిగిన ఎన్నికల సన్నాహక సమావేశానికి ముఖ్య అతిథిగా ఆళ్ల నాని పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల పక్షాన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఉన్నారని, ఒంటరిగా పోరాడుతున్నారని, పెత్తందార్లు, భూస్వాములు అవినీతిపరుల పక్షాన దుష్టశక్తులు చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ ఉన్నారని చెప్పారు. పేదల పక్షాన నిలిచిన జగన్మోహన్ రెడ్డి విజయం ఖాయమని తేలిపోయిందని, ఈ కారణంగా ఈర్ష్య, ద్వేషాలతో అధికారంలోకి వచ్చే అవకాశాలు లేవని తెలిసిన చంద్రబాబు, పవన్ కళ్యాణ్ లు కుట్రపూరితంగా వ్యవహరిస్తూ జగన్మోహన్ రెడ్డి పై దాడులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. నెల రోజుల్లో జరిగే ఎన్నికల్లో ఏలూరు జిల్లాలోని ఎంపీ స్థానంతో పాటు అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లో వైసీపీ అభ్యర్థులే గెలవాలన్నారు. ఆ దిశగా వైసిపి నాయకులు, కార్యకర్తలు పోరాడాలని, ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజలకు వివరించాలని సూచించారు. ఈనెల 18వ తేదీన నామినేషన్ వేస్తున్నట్లు కార్యకర్తల హర్షధ్వానాల మధ్య ఆళ్ళ నాని ప్రకటించారు. శ్రీరామ్ నగర్ లోని క్యాంప్ కార్యాలయం నుండి ఉదయం 9 గంటలకు పాదయాత్రగా బయలుదేరి అశోక్ నగర్, డీమార్ట్, సుబ్బమ్మ దేవి హై స్కూల్, చేపల తూము సెంటర్, 12 పంపులు సెంటర్, కొత్తపేట గంగానమ్మ గుడి, పాత బస్టాండ్, బిర్లాభం సెంటర్, గడియార స్తంభం మీదుగా తాసిల్దార్ కార్యాలయం చేరుకుని నామినేషన్ వేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి కుటుంబ సభ్యులందరూ వేలాదిగా పాల్గొనాలని ఆళ్ల నాని సూచించారు. వైసిపి ఏలూరు ఎంపీ అభ్యర్థి కారుమూరి సునీల్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రతి గడపకు ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి మంచి చేశారని, ప్రజలందరూ జగన్మోహన్ రెడ్డి వెంటే ఉన్నారని చెప్పారు. ప్రతిపక్షాలు హత్యా రాజకీయాలకు



పాల్పడుతున్నాయని వైసిపి క్యాడర్ మొత్తం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. చంద్రబాబు నాయుడుకు పార్టీని తాకట్టు పెట్టి నమ్ముకున్న కార్యకర్తలు, నాయకులను పవన్ కళ్యాణ్ నట్టేట ముంచాడని ఆరోపించారు. ఎమ్మెల్యే ఆళ్ల నానిని, ఎంపీగా తనను గెలిపించాలని వైసిపి నాయకులు కార్యకర్తలకు సూచించారు. ఎమ్మెల్యే ఆళ్ల నానితో కలిసి ఏలూరు నగరాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మేయర్ షేక్ నూర్జహాన్ పెదబాబు, డిప్యూటీ మేయర్లు గుడిదేశీ శ్రీనివాస్, నూకపెయ్యి సుధీర్ బాబు, ఏపీ సాహిత్య అకాడమీ చైర్పర్సన్ పిల్లంగొళ్ళ శ్రీలక్ష్మి, ఏపీ మెడికల్ బోర్డు డైరెక్టర్ డాక్టర్ దిరిశాల వరప్రసాద్, ఏఎంసీ చైర్మన్ నేరుసు చిరంజీవిలు, మాజీ చైర్మన్ మంచెం మై బాబు, కో ఆప్షన్ సభ్యులు ఎస్ఎంఆర్ పెదబాబు, మున్నుల జాన్ గుర్నాథ్, నీతు విజయ్ కుమార్ జైన్, కార్పొరేటర్లు, అనుబంధాల సంఘాల నాయకులు, కార్యకర్తలు, బూత్ కన్వీనర్లు పాల్గొన్నారు.

# అమర్నాథ్ కు ఓటు వేద్దాం - నియోజకవర్గం అభివృద్ధిలో భాగస్వాములు అవుదాం - గుడివాడ నాగమణి

జనదముద్రం న్యూస్, మింది,గాజువాక,విశాఖపట్నం,ఏప్రిల్15, వచ్చే నెలలో జరిగే ఎన్నికలలో ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ ను నియోజకవర్గ ఎమ్మెల్యే గా గెలిపించాలని మాజీ మంత్రి స్వర్గీయ గుడివాడ గురునాధరావు సతీమణి, ప్రస్తుత ఐటీ శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ మాతృమూర్తి గుడివాడ నాగమణి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ జీవీఎంసీ 74 వ వార్డు పరిధిలో ఉన్న మహిళలతో ఆత్మీయ సమావేశాన్ని స్థానిక టీ ఎన్ ఆర్ కళ్యాణమండపంలో ఆ వార్డు కార్పొరేటర్, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ తిప్పల వంశీరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్య అతిధిగా గుడివాడ నాగమణి పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రంలో మహిళలందరూ జగన్మోహన్ రెడ్డి పాలనలో ఎంతో సంతోషంగా ఉన్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలలో అధిక శాతం మహిళలకే కేటాయించారన్నారు. రాష్ట్రం అభివృద్ధిలో ముందుకు సాగాలన్న రాష్ట్రంలో అన్ని సామజిక ప్రజల ఆనందంగా ఉండాలన్న రాష్ట్రంలో వైసిపి జండా ఎగరాలని ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి రావాలని చెప్పేరు. అదేవిధంగా విశాఖ పార్లమెంట్ సభ్యులుగా బొత్స ఝాన్సీని గాజువాక నియోజకవర్గంలో అభివృద్ధి




జరగాలంటే ఎమ్మెల్యేగా గుడివాడ అమర్నాథ్ ను గెలిపించవలసిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు ఎన్ వై నాయుడు, గో%శీ%దేసి సత్తిరెడ్డి సికు రమణ. గొరుసు రామలక్ష్మి. ఓమ్మి ఈశ్వరి. వరలక్ష్మి. ఆర్టీసీ మూర్తి పాల్గొన్నారు



# "ఓటు" నమోదుకు ముగిసిన గడువు

జనసముద్రం జమ్మికుంట (టౌన్) న్యూస్ ప్రతినిధి: 15 ఏప్రిల్




తెలంగాణ రాష్ట్రంలో 18 సంవత్సరాలు దాటిన యువతకు ఓటు నమోదు కోసం నేటి (15 ఏప్రిల్) తో గడువు ముగిసింది. మే 13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో "ఓటు" వేయాలంటే దరఖాస్తు చేసుకునేందుకు గడువు ముగిసినట్లే. నేటి వరకు వచ్చిన దరఖాస్తులను పరిశీలించి అర్హులైన వారికి ఓటరు జాబితాలో చోటు కల్పించనున్నారు.తుది ఓటర్ల జాబితాకు అనుబంధంగా ఈ జాబితాను ప్రదర్శిస్తారు. అందులో పేర్లు ఉన్న వాళ్ళందరూ ఈ ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించుకోవచ్చు.ఓటు ద్వారా ప్రజాస్వామ్య ప్రభుత్వాన్ని నిర్మించుకోవచ్చు అనే అంశంలో 18 సంవత్సరాల వయస్సు గల యువత ఎక్కువ మొత్తంలో ఓటు నమోదుకు ఆసక్తి కనబరిచారు.ఈ మేరకు అన్ని ప్రాంతాలలో, గ్రామాలలో సంబంధింత బిఎల్ఓ లను సంప్రదించి దరఖాస్తు ఫార్మెట్ పూర్తి చేసి అందించినట్లు సమాచారం.



# విద్యార్థులకు అన్ని వసతులు కల్పించాలి:జిల్లా కలెక్టర్


యాదాద్రి భువనగిరి జిల్లా ఏప్రిల్.15,భువనగిరి నియోజకవర్గం ప్రతినిధి:జనసముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టరేట్లో సంక్షేమ గురుకుల వసతి గృహాల అధికారులతో జిల్లా కలెక్టర్ హనుమంతు సమావేశమై పరీక్షలకు సంబంధించి విద్యార్థులకు అన్ని వసతులు కల్పించాలని మంచి భోజన వసతి ఏర్పాటు చేయాలని సంక్షేమ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గంగాధర్ ఆర్ డి ఓ అమరేందర్ పాల్గొన్నారు.



# స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలి: జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ హనుమంతు

యాదాద్రి భువనగిరి జిల్లా ఏప్రిల్.15,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ భువనగిరి కలెక్టరేట్లో నామినేషన్లు ఎన్ కోర్ హెల్ప్ డెస్క్ టీమ్ల అధికారులకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ హనుమంతు మాట్లాడుతూ నామినేషన్ల స్వీకరణ హెల్ప్ డెస్క్ సేవల పట్ల స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గంగాధర్,ఆర్డిఓ అమరేందర్ పాల్గొన్నారు.



# వాలంటీర్ల మూకుమ్మడి రాజీనామా

జనసముద్రం న్యూస్: బిక్కవోలు,ఎప్రిల్:15తూర్పుగోదావరి జిల్లా అనపర్తినియోజకవర్గంలోని బిక్కవోలు మండలం బలభద్రపుర గ్రామంలో వాలంటీర్లు 65 మంది మూకుమ్మడిగా రాజీనామా చేశారు. స్థానిక గ్రామ సచివాలయం 1,2,3 వాలంటీర్లు మొత్తం 66 గాను65 కలసి పంచాయతీ కార్యదర్శి అశోక్ సచివాలయం కార్యదర్శి లక్ష్మీనారాయణలకు రాజీనామా పత్రాలును వాలంటీర్లు సోమవారం అందజేశారు. మండలంలోని మిగతా 12 గ్రామాల్లో కూడా వాలంటీర్లు స్వచ్ఛందంగా రాజీనామాలు చేయడం విశేషం తదనంతరం తమ వాలంటీర్ల మూకుమ్మడి రాజీనామాకు గల అసలు కారణాలను వివరిస్తూ ఎలక్షన్ కమిషన్ తీసుకున్న నిర్ణయాలు అనగా వృద్ధులకు పెన్షన్ ఇంటికి పంపిణీ చేయకుండా మరియు వారి విధుల నుండి దూరంగా పెట్టడం అలాగే వివిధ ప్రతిపక్ష పార్టీలు వాళ్లను టెర్రరిస్టులని వివిధ రకాలుగా దుర్భాషలాడటంతో వ్యక్తిగతంగా మనస్థాపానికి గురై రాజీనామాలు చేసామని చెప్పారు. ఈ ఐదు సంవత్సరాలు ప్రజా సేవ చేసుకోవడానికి అవకాశం కల్పించిన సీఎం జగన్ మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. మరొక్క సారి జగన్ అన్నను సీఎంగా చేయడానికి మేము అంతా సిద్ధం.ఈ కార్యక్రమంలో వాలంటీర్లు అందరూ పాల్గొన్నారు.

# గతంలో కోడికత్తి... తాజాగా రాయి

## సరికొత్త డ్రామాలాడుతున్న సైకో సీఎం
## తీవ్రస్థాయిలో మండిపడ్డ కూటమి అభ్యర్థి బడేటి చంటి
## తెలుగుదేశం పార్టీ ప్రెస్‌నోట్



ఏలూరు – ఏప్రియల్, 15 తన రాజకీయ దాహం కోసం అమాయకులను బలిచేసేందుకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మళ్ళీ రాయిడ్రామాకు తెరలేపారని ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గ టిడిపి, జనసేన, బీజేపి కూటమి ఉమ్మడి అభ్యర్థి బడేటి చంటి ఆరోపించారు. ఏలూరు నియోజకవర్గంలో టిడిపి ఆధ్వర్యంలో చేపట్టిన ప్రజా సంకల్పయాత్ర లక్ష్య సాధన దిశగా కొనసాగుతోంది. ఇందులో భాగంగా ఏలూరు 37, 38 డివిజన్‌ల పరిధిలో నిర్వహించిన కార్యక్రమంలో కూటమి ఉమ్మడి అభ్యర్థి బడేటి చంటి పాల్గొన్నారు. చాణిక్యపురి కాలనీ గాంధీబొమ్మ సెంటర్ నుండి ప్రారంభమైన ప్రజా సంకల్పయాత్రలో భాగంగా జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. యాత్రలో అడుగడుగునా ఆయనకు ప్రజలు అపూర్వస్వాగతం పలికారు. పూలమాలలు వేసి, హారతులు పట్టారు. ఇంటింటికీ వెళ్ళి కూటమి అధికారంలోనికి వస్తే అమలు చేయనున్న సంక్షేమ పథకాల కరపత్రాలను పంపిణీ చేశారు. రానున్న ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను ఆశీర్వదించాలని కోరారు. ఈ సందర్భంగా బడేటి చంటి మాట్లాడుతూ రాష్ట్రానికి కూటమి అవసరాన్ని వివరిస్తూ, ప్రజామద్దతు కూడగట్టడమే లక్ష్యంగా, అరాచక వైసిపి ప్రభుత్వాన్ని గద్దెదింపడమే ధ్యేయంగా ముందుకెళ్తున్నామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రిపై జరిగిన రాయిదాడిలో దోషులెవరో తేల్చకుండా, ఎటువంటి చర్యలకు పూనుకోకుండా కేవలం ఆరోపణలు, విమర్శలతో కాలం వెల్లదీస్తోన్న అధికార పెద్దలు ఎంతమంది అమాయకులను తమ రాజకీయ దాహం కోసం బలిచేస్తారో చెప్పాలని ప్రశ్నించారు. ఇప్పటికైనా ఇటువంటి డ్రామాలకు స్వస్థిపలకాలని, ప్రజలన్నింటినీ గమనిస్తున్నారని, సరైన సమయంలో ఓటు ద్వారా స్పందిస్తారని బడేటి చంటి ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో తెలుగుదేశం పార్టీ నగర అధ్యక్షులు పెద్దిబోయిన శివప్రసాద్, జనసేన నగర అధ్యక్షులు నాగిరెడ్డి కాశీ నరేష్,టీడీపీ క్లస్టర్ ఇంచార్జ్ నాయుడు సోము,37 వ డివిజన్ కార్పొరేటర్ నాయుడు పృధ్వీశారదా, ఈతకోట శ్రీనివాస్, మాగంటి వెంకన్న, గోవింద్, ఠాగూర్, శిలా దుర్గాప్రసాద్, అది, జనసేన డివిజన్ ఇంచార్జ్ గరపాటి ప్రేమ్ మరియు టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు

# ఆంధ్ర ప్రదేశ్ లో...డ్యాములన్ని కట్టింది కాంగ్రెస్ గవర్నమెంట్ అంటున్న" రైల్వే కోడూర్ కాంగ్రెస్ అధ్యక్షు రాలు గోసాల దేవి"

**వైఎస్ఆర్సిపి ఇసుక మాఫియా వల్ల... అన్నమయ్య డ్యామ్ తెగి పోవడానికి కారణం**

**బ్రాహ్మణుల కుటుంబాన్ని.. 50 మంది గ్రామ ప్రజలను పొట్టను పెట్టుకున్న "వైఎస్ఆర్సిపి ప్రభుత్వం"**

**రాజంపేటలో అనేక గ్రామాలు "నీళ్లు రామచంద్ర అంటూ" కన్నీళ్లు పెట్టుకుంటున్న ప్రజలు**

**కాంగ్రెస్ గెలిచిన తరువాత మొదట సంతకం.. "ఆంధ్ర ప్రదేశ్ కు ప్రత్యేక హెూదా**

**"రెండవ సంతకం... రెండు లక్షల రైతు రుణమాఫీ"**



అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ రిపోర్టర్ ఏప్రిల్ 15 జనసముద్రం న్యూస్అన్నమయ్య జిల్లా రైల్వేకోడూరు నియోజక వర్గం లో పెనగలూరు మండలం కొండూరు పంచాయతీ ఎలక చర్ల గ్రామం అన్నమయ్య జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళ జిల్లా అధ్యక్షురాలు రైల్వే కోడూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గోసాల దేవి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నల్ల కదిరిగాళ్ళ శాంతయ్య కాంగ్రెస్ పార్టీ పెనుగులూరు మండల అధ్యక్షుడు వెంగయ్య ఆధ్వర్యంలో 20 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీలో చేరిక ఈ సందర్భముగా రైల్వే కోడూరు



కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గోసాల దేవి రాష్ట్ర నాయకులు శాంతయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారం వచ్చిన వెంటనే ఏపీకి ప్రత్యేక హెూదా అమలపైనే తొలి సంతకం రైతులకు రెండు లక్షలు వరకు రుణమాఫీ , ఆంధ్రప్రదేశ్ గుండెల్లో కాంగ్రెస్ పార్టీకి స్థానము ఉంది వెనుకబడి బీసీల. ముస్లింల అభివృద్ధి కోసం విద్యా ఉద్యోగ స్థానిక సంస్థలలో రిజర్వేషన్ ఇచ్చింది కాంగ్రెస్ మహిళలందరికీ సమాన హక్కులు అవకాశాలు రక్షణ, లభించినది కాంగ్రెస్ ప్రభుత్వం మహిళకు 50 శాతం రాజకీయ రిజర్వేషన్ అమలు చేసింది కాంగ్రెస్ దేశంలో అన్ని మతాల ప్రజలను సమైక్యంగా నిలిపేందుకే లౌకికవాదాన్ని మతసామరస్యాన్ని నెలకొల్పింది.. కాంగ్రెస్ దేశ సమగ్రత కోసం కాంగ్రెస్ నేతలు శ్రీ మతి ఇందిరాగాంధీ, శ్రీ రాజీవ్ గాంధీ ల ప్రాణ త్యాగాలు చేసిన చరిత్ర కాంగ్రెస్ దే భారీ సాగునీటి ప్రాజెక్టులు పరిశ్రమలు నెలకొల్పింది ..కాంగ్రెస్ ఉదాహరణకు మన రాష్ట్రములో నాగార్జునసాగర్. ప్రకాశం బ్యారేజ్. శ్రీశైలం రిజర్వాయర్. ధవలేశ్వరం ప్రాజెక్ట్ ఆధునీకరణ. పోలవరం. పులిచింతల. ప్రస్తుతం నిర్మాణంలో ఉన్నవన్నీ కాంగ్రెస్ పార్టీ చేపట్టినవే దేశంలో ఐఐటీలు. ఐఐఎంలు కేంద్రీయ విశ్వవిద్యాలయాలు స్థాపించింది కాంగ్రెస్ రైతులకు చట్టం ద్వారా బ్యాంకుల నుండి వడ్డీ లేని రుణాలు అందిస్తుంది, అని చెపుకు వచ్చారు....

### దేశ ప్రజలకు ప్రియాంక గాంధీ కీలక సూచనలు

లోక్‌సభ ఎన్నికలు సమీపిస్తున్న వేళ దేశ ప్రజలకు కాంగ్రెస్ అగ్రనాయకురాలు ప్రియాంక గాంధీ కీలక సూచనలు చేశారు. 'మీరు నిజంగా దేశాన్ని ముందుకు తీసుకెళ్లాలనుకుంటే.. మిమ్మల్ని ముందుకు తీసుకెళ్లే ప్రభుత్వాన్ని, యువతకు ఉపాధి కల్పించే ప్రభుత్వాన్ని.. రైతులు, మహిళలకు సాధికారత కల్పించే ప్రభుత్వాన్ని ఎన్నుకోండి. మోదీ ప్రభుత్వం ఏది చెప్పినా ఈసారి మీ ప్రభుత్వాన్ని, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గెలిపించండి' అని పేర్కొన్నారు.

# త్రీ శూల యుద్ధం లా..! మూడు మండలాల్లో గెలుపే లక్ష్యంగా దూసుకుపోతున్న "గ్లాసు ..కమలం"

## ఐదు మండలాల్లో.. ఉన్నటువంటి ఎన్డీఏ కూటమి అభ్యర్థుల అందర్నీ కలుపుకుంటూ.. గెలుపే లక్ష్యంగా ముందుకు సాగుతున్న "టిడిపి ఇన్చార్జ్ ముక్కారూపానంద రెడ్డి"

అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ రిపోర్టర్ ఏప్రిల్ 15 జనసముద్రం న్యూస్అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గంలో రైల్వే కోడూరు మండలం నందు ఎన్డీఏ ఉమ్మడి పార్టీ.. "త్రిశూల యుద్ధం " ప్రకటించినట్లుగా..! మూడు మండలాల్లో విడివిడిగా ఎన్ డి ఏ కూటమి ప్రచారాన్ని ప్రారంభించింది. ఈ కూటమిలో భాగంగా రైల్వే కోడూరు మండలం మాధవరం పోడు గ్రామం నందు మరియు ఎస్ కొత్తపల్లి.. ఎస్టీ కాలనీలో.. ముమ్మరంగా ప్రచారం చేయడం జరిగినది, ఈ ప్రచారంలో 300కు పై బడి, ఉమ్మడి పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొనడం జరిగినది, ఈ కార్యక్రమంలో తెలుగుదేశం ఇంచార్జ్ ముక్కారూపానంద రెడ్డి జనసేన నాయకులు, బిజెపి నాయకులు, టిడిపి నాయకులు, మరియు కార్యకర్తలు, అభిమానులు కనివిని ఎరగని రీతిలో ప్రచార కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమం ఉమ్మడి ఎన్డీఏ కూటమి ఆధ్వర్యంలో జరిగినది .

### ఓబులవారిపల్లి మండలం

ఓబులవారిపల్లి మండలంలో "అన్నపూర్ణాదేవి ముక్క వరలక్ష్మి వారు" మరియు వారి కోడలు "శిరీష వారు".. జనసేన ఎమ్మెల్యే అభ్యర్థి" అరవ శ్రీధర్ "ఆధర్యంలో వందల సంఖ్యలో అభిమానులు పార్టీ కార్యకర్తలు జనసేన బిజెపి టిడిపి ఉమ్మడి నాయకులు మహిళలు ఆధ్వర్యంలో చిన్న ఓరుంపాడు పంచాయతీ లో.. కుమ్మర వీధి.. గొల్లపల్లి.. నడింపల్లి.. హరిజనవాడ బాబు సూపర్ సిక్స్ డోర్ టు డోర్ ప్రచారాన్ని ముమ్మరంగా సాగింది ఈ కార్యక్రమంలో ఓబులవారిపల్లి చెందిన రెడ్డి కులస్తులు, కమ్మ కులస్తులు, బలిజ కులస్తులు, మరియు ఇతర కులస్తులు అందరూ కలిసి ఈ గ్రామాల్లో వెళుతూ ఉంటే చూసిన ప్రతి ఒక్కరూ ఆశ్చర్యపోయే విధంగా ప్రచారం సాగింది... దాదాపు 50 నుండి 60 వాహనాలు రావడం ప్రజల్లో మార్పును గమనించడం జరిగిందని ఓబులవారిపల్లి విశ్లేషకులు నాయకులు చెప్పుకొచ్చారు ,

ఈ కార్యక్రమంలో , వాసు దేవ రెడ్డి ,అనితా దీప్తి ,బత్తిన వేణుగోపాల్ రెడ్డి,గోవర్ధన్ రెడ్డి బీజేపీ యూత్ లీడర్, వై.వేణుగోపాల్ రెడ్డి రవీంద్ర నాయుడు , పి కోటేశ్వర్ ఈశ్వర నాయుడు ,జి నరేంద్ర ,గజేంద్ర, సి సుబ్బ నాయుడు , అయ్యాల రాజు పల్లి యువ నాయకులు చింతు రాజారెడ్డి ,వంకన శివారెడ్డి,కె. సుబ్బరాయుడు, ఓ. ధర్మ,మరియు తదితరులు పాల్గొన్నారు.



### చిట్వేల్ మండలం

చిట్వేలు మండలం నందు కందులు వారి పల్లి పంచాయతీలో... కేకే వడ్డుపల్లి, తుమ్మ చెట్లపల్లి ..మిటమిందపల్లి.. తిమ్మయ్య గారి పల్లి పంచాయతీలో.. తిల్ల వారి పల్లి, ఎస్సీ కాలనీ, "డేర్ అండ్ డైనమిక్" టిడిపి యువ నాయకుడు "ముక్క సాయి వికాస్ రెడ్డి" మరియు బొబ్బిలి చంగల్ రాయుడు మరియు కాకర్ల నాగార్జున మరియు సర్పంచ్ నరసింహ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు జనసేన నాయకులు మన్మధ, మాదాసు, నరసింహ ,సుధీర్ రెడ్డి, వీళ్ళందరి ఆధ్వర్యంలో వందల సంఖ్యలో బిజెపి నాయకులు, జనసేన నాయకులు, తెలుగుదేశం నాయకులు, మరియు ఉమ్మడి పార్టీల కార్యకర్తలు, అభిమానులు, పాల్గొనడం జరిగినది..

# సెయింట్ జోసెఫ్ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో ఘనంగా రాజ్యంగశిల్పి

## డా.బి.ఆర్.అంబేద్కర్ జయంతి




జనసముద్రం న్యూస్, జ్ఞానపురం, విశాఖపట్నం, ఏప్రిల్ 15, 2024న మన భారత రాజ్యాంగ నిర్మాత డా. బి. ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా సెయింట్ జోసెఫ్ మహిళా కళాశాలలోని ఎన్ఎస్ఎస్ విభాగంలు ఆయనకు ఘనంగా పుష్ప నివాళులు అర్పించారు. ప్రోగ్రామ్ ఆఫీసర్ డా. కె. మాణిక్య కుమారి మరియు విద్యార్థి వాలంటీర్లు కాన్వెంట్ జంక్షన్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహం దగ్గర డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు మరియు స్వేచ్ఛా భారతదేశానికి ఆయన చేసిన గొప్ప కృషిని స్మరించుకున్నారు. డా.మాణిక్య కుమారి విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ మన రాజ్యాంగాన్ని అభివృద్ధి చేయడంలో ఆయన భావజాలం, ప్రగతిశీల విధానాల వల్లనే భారత పౌరులందరూ వాక్ స్వాతంత్ర్యం, భావప్రకటన, సమానత్వం, అందరికీ న్యాయం, లింగ సమానత్వం, అణగారిన, బలహీన వర్గాలు మరియు మహిళలు అభ్యున్నతి పొందేలా చేశారన్నారు. రాజ్యాంగ నిబంధనల ద్వారా అతను కులం, మతం, రంగు, లింగం మొదలైన వాటి ఆధారంగా అసమానతలు మరియు వివక్షను తొలగించాడు. భారతరత్న డా. అంబేద్కర్, ఒక గొప్ప న్యాయవాది, తత్వవేత్త మరియు గొప్ప దూరదృష్టి గలవాడు, భారతదేశానికి తిరుగులేని విలువైన రత్నం. డాక్టర్ అంబేద్కర్ వంటి గొప్ప జాతీయ నాయకులను స్ఫూర్తిగా తీసుకుని భావి తరాలకు నవ భారతాన్ని సృష్టించాలని ప్రిన్సిపాల్ డాక్టర్ షైజీ విద్యార్థులకు సూచించారు.



## ఘనంగా ఓగిరెడ్డి శ్రీనివాసరెడ్డి పుట్టినరోజు వేడుకలు

జనసముద్రం న్యూస్: బిక్కవోలు,ఏప్రిల్:15తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గం బిక్కవోలు మండలం బలభద్రపురం గ్రామంలో చేరువువీధి యూత్ ఆధ్వర్యంలో ఓగిరెడ్డి శ్రీనివాసరెడ్డి పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిపారు..ఈ కార్యక్రమంలో చెరువు వీధి యూత్ కర్రి దుర్గారెడ్డి(శ్రీనుగారిమేనల్లుడు),సత్తి వీరెడ్డి,సబ్బేళ్ళ సత్యనారాయణ రెడ్డి(ఎస్.వి.వి) కర్రి అచ్చిరెడ్డి (4వవార్డు మెంబెర్),ద్వారంపూడివీరరాఘవరెడ్డి, నల్లమిల్లి శ్రీనివాసరెడ్డి, సత్తి శ్రీకర్ రెడ్డి,కర్రి దుర్గారెడ్డి(డి.ఆర్),అయ్యప్ప,ఖాదర్, గంగరాజు,కర్రి సీతారామరెడ్డి,సత్తి వెంకటరెడ్డి, నల్లమిల్లి చిన్న వెంకటరెడ్డి,పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సబ్బేళ్ళ సుజాతావీరరాఘవరెడ్డి ముఖ్య అతిధి గా విచ్చేశారు..




## భువనగిరిలో రెచ్చిపోతున్న చైన్ స్నాచర్లు

యాదాద్రి భువనగిరి జిల్లా ఏప్రిల్.15,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:జనసముద్రం న్యూస్ భువనగిరి మున్సిపాలిటీ రాయగిరిలో రెండు చైన్ స్నాచింగ్లు జరిగాయి.బాధితులు తెలిపిన వివరాల ప్రకారం ఆరుబయట నిద్రిస్తున్న శిరీష,మాధవి అనే మహిళల మెడలో నుంచి అర్ధరాత్రి గుర్తుతెలియని దుండగులు పుస్తెలతాడును ఎత్తుకెళ్లారు.జిల్లాలో రోజుకో గొలుసు దొంగతనం జరుగుతుండడంతో ప్రజలు బెంబేలెత్తుతున్నారు.ఈ ఘటనలో మహిళ మెడకు గాయాలు కూడా అయ్యాయి.దొంగలు సెంటిమెంట్ గా తాడును ఎత్తుకెళ్లి పుస్తెలను వదిలిపెట్టి వెళ్తున్నారు.

## భువనగిరి అసెంబ్లీ బీజేవైఎం కన్వీనర్ గా బుంగమట్ల మహేష్ నియామకం



యాదాద్రి భువనగిరి జిల్లా ఏప్రిల్.15,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి :జనసముద్రం న్యూస్ వలిగొండ మండల కేంద్రానికి చెందిన బుంగమట్ల మహేష్ ను బీజేవైఎం భువనగిరి అసెంబ్లీ కన్వీనర్ గా నియమిస్తూ జిల్లా అధ్యక్షులు పట్నం కపిల్ ఉత్తర్వులు జారీ చేశారు.ఈ సం దర్భంగా మహేష్ మాట్లాడుతూ తన పదవికి సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. కట్టబెట్టిన పదవికి బాధ్యతగా పని చేస్తానని పార్టీకి బలోపేతానికి కృషి చేస్తానన్నారు.



## ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలి....: జిల్లా అడిషనల్ కలెక్టర్ లత

తుంగతుర్తి ప్రతినిధి ఏప్రిల్ 15 జనసముద్రం న్యూస్సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండల కేంద్రంలో ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని జిల్లా అడిషనల్ కలెక్టర్ లత కోరారు. సోమవారం మండల కేంద్రంలోని ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసి ధాన్యాన్ని పరిశీలించి మాట్లాడారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తెచ్చిన ధాన్యాన్ని వెంటనే కాంటా పెట్టి లారీలో లోడ్ చేసి మిల్లులకు తరలించాలని సూచించారు. రైతులు నాణ్యమైన ధాన్యాన్ని తీసుకువచ్చి ప్రభుత్వ మద్దతు ఏ–గ్రేడ్ రకానికి రూ.2,203, బి–గ్రేడ్ రకానికి రూ.2,183 ధర పొందాలన్నారు. రైతులను ఇబ్బందులకు గురి చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో.... సీసీ గడ్డం యాదగిరి గుడ్ల కొనుగోలు నిర్వాహకులు పెండెల ప్రవీణ్ రైతులు తదితరులు పాల్గొన్నారు

# జడ్పీ స్థాయి సంఘం సమావేశంలో స్వీప్

## ఓటింగ్ శాతం పెరగాలి, ఏథికల్ ఓటింగ్ జరగాలన్న డీపీఓ శ్రీనివాస విశ్వనాథ్



జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా టౌన్ రిపోర్టర్ ఏప్రిల్ 15ఏలూరు : జిల్లా ప్రజా పరిషత్ స్థాయి సంఘం సమావేశం జడ్పీ ఛైర్పర్సన్ ఘంటా పద్మశ్రీ అధ్యక్షతన సోమవారం జడ్పీ సమావేశ మందిరంలో జరిగింది. సమావేశానికి హాజరైన అధికారులు ఎన్నికల ప్రవర్తన నియామవాళిని దృష్టిలో ఉంచుకొని శాఖల వారీగా ప్రగతి నివేదిక వివరించారు. ఎలక్షన్ మోడల్ కోడ్ ఉన్నందున ఎటువంటి విధాన పరమైన నిర్ణయాలు తీసుకోకుండానే సమావేశం ముగించారు. మొదటి స్థాయి సంఘం ప్రణాళిక, ఆర్థిక అంశాలపై జరుపగా వేసవిని దృష్టిలో ఉంచుకొని త్రాగునీటి ఎద్దడిపై జిల్లా యంత్రంగం తీసుకున్న ముందస్తు చర్యలపై అధికారులు స్థాయి సంఘం సభ్యుల దృష్టికి తీసుకొచ్చారు. అనంతరం సమావేశాన్ని ముగిస్తూ ఛైర్పర్సన్ ఘంటా పద్మశ్రీ తెలపగ సమావేశానికి హాజరైన అధికారులు వెళ్ళడానికి సిద్దపడగా అంతలో ఎక్సకూజ్ మీ మేడం.. తమరు పర్మిషన్ ఇస్తే! అని జిల్లా గ్రామ పంచాయతీ అధికారి తూతిక శ్రీనివాస విశ్వనాథ్ జడ్పీ ఛైర్పర్సన్ ఉద్దేశించి అనుమతి కోరగా అదేస్థాయిలో 'ఎస్ ప్లీజ్' అని బదులు రావడంతో అధికారులు అందరు ఏమిటా అని డీపీఓ వైపు చూడగా తాను జిల్లా స్వీప్ నోడల్ ఆఫీసర్ అని జిల్లాలో ఇప్పటివరకు 2000 స్వీప్ కార్యక్రమాలు పట్టణాలలో, గ్రామాలలో చేపట్టడం జరిగిందన్నారు. సందర్బంగా డీపీఓ శ్రీనివాస విశ్వనాథ్ మాట్లాడుతూ గత ఎన్నికలలో జిల్లా పోలింగ్ శాతం 83.10% అని రాబోవు సార్వత్రిక ఎన్నికలలో 92% లక్ష్యం పెట్టుకొని ఓటింగ్ పెంచే విధంగా అన్ని చర్యలు చేపడుతున్నామని అన్నారు. 85 సంవత్సరాలు పైబడిన వారికీ, దివ్యంగుల కోసం ఎన్నికల సంఘం ఆదేశాలు మేరకు హోమ్ ఓటింగ్ జరుపనున్నామని అన్నారు. జిల్లాలో అత్యల్పంగా 68.54% పోలింగ్ నమోదు గత ఎన్నికలలో ఏలూరు నియోజకవర్గంలో జరిగిందని దీనికి ప్రధాన కారణం ఈ నియోజకవర్గంలో ఓటరుగా నమోదైన వారు ఇతర ప్రాంతాలలో ఉద్యోగాలు చేయడం, చదువులు నిమిత్తం దూర ప్రాంతాలలో ఉండడం వలన పోలింగ్ రోజు ఓటుహక్కు వినియోగించుకోవడం లేదన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణకు ఓటు ద్వారా జరుగుతుందని, సమాజ అభివృద్ధికి, వ్యక్తి భవిషత్తుకు ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకోవాలని కోరారు. పవిత్రమైన ఓటును నగదుకు, బహుమతులకు అమ్ముకోకూడదని ప్రతి ఓటరు ఏథికల్ ఓటింగులో భాగస్వాములు కావాలని అన్నారు. జిల్లాలో ఉన్న 16.25 లక్షల ఓటర్లను దృష్టిలో ఉంచుకొని ఓటరు చైతన్య కార్యక్రమాలలో భాగంగా అన్ని పంచాయతీలలో కళాజాత కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ ఆదేశాలు మేరకు దూరప్రాంతాలలో ఉన్న ఓటర్లకు అమ్మ పిలుస్తుంది అనే సామజిక చైతన్య కార్యక్రమంలో భాగంగా ఆహ్వానపత్రిక పంపి ఓటింగు ప్రక్రియలో భాగస్వామ్యం చేయడం జరుగుతుందని డీపీఓ శ్రీనివాస విశ్వనాథ్ అన్నారు. కార్యక్రమంలో జడ్పీ సీఈఓ సుబ్బారావు, జిల్లాస్తాయి ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా అధికారులు ఉన్నారు.

# భువనగిరి సిపిఎం అభ్యర్థి జహంగీర్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించండి

## సిపిఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మల్లు లక్ష్మి



తుంగతుర్తి ప్రతినిధి ఏప్రిల్ 15 జనసముద్రం న్యూస్సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండల కేంద్రంలో పత్రికా విలేకరుల సమావేశంలో సిపిఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మల్లు లక్ష్మీ మాట్లాడుతూ..రానున్న భువనగిరి పార్లమెంటు నియోజకవర్గం లో సిపిఎం అభ్యర్థి మహమ్మద్ జహంగీర్ ను అత్యధిక మెజార్టీ తో గెలిపించాలని కోరారు భువనగిరి అసెంబ్లీ నియోజక వర్గంలో ప్రజలకు సాగునీరు త్రాగునీరు అందించడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయని ఎద్దేవా చేశారు తుంగతుర్తిలో ప్రజలకు విద్య వైద్యం కాగనీరు సాగనీరు ముఖ్యంగా అవసరమని అది అందించడంలో టిఆర్ఎస్ ప్రభుత్వం మరియు ఇప్పుడు అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమయ్యాయని ఆమె తెలియజేశారు సిపిఎం పార్టీ ప్రజల పార్టీ ప్రజల కోసం పాటుపడే అనునిత్యం ప్రజా సమస్యలపై పోరాడేటువంటి పార్టీ సిపిఎం పార్టీ ఈ పార్టీ బలపరిచిన అభ్యర్థి మహమ్మద్ జహంగీర్ విద్యార్థి సంఘం నుంచి చురుకైన పాత్ర వహిస్తూ యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శిగా సేవలందిస్తూ దాదాపు 20 నుంచి 30 సంవత్సరాలుగా ప్రజాస్వామ్యస్యల మీద పోరాటం చేస్తున్నాడని ప్రజలు గ్రహించి సిపిఎం పార్టీకి మద్దతుగా నిలబడి జహంగీర్ గెలుపు కొరకు కృషి చేయాలని ఆమె ప్రజలను కోరారుభువనగిరి పార్లమెంటు అభ్యర్థి మహమ్మద్ జహంగీర్ మాట్లాడుతూ.... తుంగతుర్తి నియోజకవర్గం వెనుకబడ్డ ప్రాంతమని అభివృద్ధికి ఆమడ దూరంలో ఉందని గత పాలకులు ఈ నియోజకవర్గాన్ని నిర్లక్ష్యం చేయడంలో ముందు వరుసలో ఉన్నారని తెలియజేశారు మల్లు స్వరాజ్యం హయాంలో తుంగతుర్తి కొంతమేరకు అభివృద్ధికి నోచుకుందని ఉద్ఘాటించారు ఈ కార్యక్రమంలో.... సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు నిమ్మది వెంకటేశ్వర్లు కొలిశెట్టి యాదగిరిరావు కోట గోపి మట్టపల్లి సైదులు చెరుకు యాక లక్ష్మి సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బుర్ర శ్రీనివాస్ కందాల శంకర్ రెడ్డి పులుసు సత్యం అర్వపల్లి మండల కార్యదర్శి వజ్జె శ్రీనివాస్ నాయకులు ముత్తయ్య యాదగిరి తదితరులు పాల్గొన్నారు

# భువనగిరి పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన:పార్లమెంట్ ఎన్నికల ఇన్చార్జి మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి



జనసముద్రం న్యూస్ (ఏప్రిల్.15) భువనగిరి పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశం ఇబ్రహీంపట్నం నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం మాన్నెగూడ లోని బిఎమ్ఆర్ శార్ద కన్వెన్షన్ లో జరిగింది.ఈ సమావేశానికి %మీూ% మల్ రెడ్డి రంగారెడ్డి గారు సభాధ్యక్షత వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా మునుగోడు ఎమ్మెల్యే భువనగిరి పార్లమెంటు ఎన్నికల ఇన్చార్జి కోమటి రెడ్డి రాజగోపాల్ రెడ్డి,%ూ×జజ% కార్యదర్శి రోహిత్ చౌదరి,భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా మునుగోడు ఎమ్మెల్యే భువనగిరి పార్లమెంటు ఎన్నికల ఇన్చార్జి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ ఇబ్రహీంపట్నం గడ్డ కాంగ్రెస్ గడ్డ ఇబ్రహీంపట్నం ప్రజలు 70 వేల మెజార్టీతో కిరణ్ కుమార్ రెడ్డిని గెలిపించాలని కాంగ్రెస్ పార్టీలో ఉన్న ఏ కులస్థుడైన మతస్థుడైన మాకు ఒక్కటే.2018 లో తమ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలను 12 మందిని తీసుకొని తెలంగాణలో ప్రతిపక్షం లేకుండా చేసిండు కేసీఆర్ ఇష్ట రీతిన పరిపాలన కొనసాగించి బంగారు తెలంగాణను అప్పుల పాలు చేసి చిప్ప చేతికి ఇచ్చిండు కేసీఆర్.ఈ కాంగ్రెస్ పార్టీ పేదల పార్టీ.మరో 20 ఏళ్ల పాటు కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటుంది.మే13వ తారీకు వరకు కష్టపడి ప్రతి కార్యకర్త ఇంటింటికి కాంగ్రెస్ పార్టీ గ్యారెంటీలను ప్రచారం చేసి విస్తృత స్థాయిలో తెలియపరచి భారీ మెజారిటీతో కిరణ్ కుమార్ రెడ్డిని గెలిపించాలి.ఈనెల 21న పెద్ద ఎత్తున భువనగిరి లో కిరణ్ కుమార్ రెడ్డి నామినేషన్ వేస్తున్న సందర్భంగా ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి రాష్ట్ర మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి వస్తున్నారు కావున ఇబ్రహీంపట్నం నియోజక వర్గం నుండి50 వేల మంది తరలిరావాలి అని అన్నారు.ర్యాలీ చూసి భాజపా బిఆర్ఎస్ పార్టీలకు మైండ్ బ్లాక్ కావాలి.భువనగిరి అభ్యర్థి చామలకిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీ గారి కల నెరవేర్చడానికి నమ్మి మన గొంతు కోసినటువంటి బి పార్టీని కెసిఆర్ ను మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో తరిమి తరిమి కొట్టారు.కాంగ్రెస్ పార్టీ సంక్షేమమే ద్యేయంగా,అభివృదే ప్రధాన ఎజెండాగా ముందుకు సాగుతోంది.మీ వాడిగా ఉంటా,మీతో నడుస్తా ప్రజలకు సేవ చేసుకునే అవకాశం ఇవ్వండి.చామల కిరణ్ కుమార్ రెడ్డి పార్లమెంట్ సభ్యులు,కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి.కాంగ్రెస్ కు ఓటు వేయండి,అభివృద్ధికి సహకరించండి,హస్తం గుర్తుకే మన ఓటు,ఊపందుకున్న కాంగ్రెస్ ప్రచారం.కార్యకర్తలు నాయకులు మహిళా నాయకులు కష్టపడి గెలుపు దిశగా కృషి చెయ్యాలి.ఏమాత్రం నిర్లక్ష్యం చెయ్యకుండా 30 రోజులు కార్యకర్తలు శ్రమిస్తే అప్పుడు అధికారంలో లేకున్నా 11 నియోజకవర్గాల నుంచి గెలిచిన ఎమ్మెల్యేలకు ఎంత మెజార్టీ వచ్చిందో ఆ మెజార్టీ కంటే ఇప్పుడు ఎక్కువ రావాలి అన్నారు.

# కొంకుదురు గ్రామంలోసత్తి ఆదిలక్ష్మి ఎన్నికల ప్రచారం



జనసముద్రం న్యూస్:బిక్కవోలు,ఏప్రిల్:15తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియజికవర్గం బిక్కవోలు మండలం కొంకుదురు గ్రామంలో ఎమ్మెల్యే సత్తి సూర్యనారాయణ రెడ్డి సతీమణి ఆదిలక్ష్మి ఎన్నికల ప్రచారం నిర్వహించారు ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలు, చేసిన అభివృద్ధి గురించి వివరించారు. ఎమ్మెల్యేగా సూర్యనారాయణ రెడ్డిని పార్లమెంట్ అభ్యర్థి గూడూరు శ్రీనివాసులను అఖండ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. కులమతాలు, పార్టీలకతీతంగా సంక్షేమ ఫలాలను అందించిన ముఖ్యమంత్రి దేశంలో మొత్తం మీద ఒక్క వైఎస్ జగన్మోహన్ రెడ్డి మాత్రమేనన్నారు. ఆదిలక్ష్మికి మహిళలు హారతులుపట్టి పూలమాలలతో స్వాగతం పలికారు. ఆదిలక్ష్మి ఎన్నికల ప్రచారం మొదలుపెట్టిన రోజు నుండి గ్రామాల్లో పర్యటిస్తూ ప్రజలతో మమేకమైన దృశ్యాలను ఒక ఫ్రేమ్లో పొందుపరిచిన జ్ఞాపికను నియోజవర్గ సోషల్ మీడియా కో కన్వీనర్ నేకురి రాజు ఆమెకు అందజేసి ఎమ్మెల్యే కుటుంబం పట్ల తనకున్న అపారమైన అభిమానాన్ని చాటుకున్నాడు మండల యువజన విభాగ అధ్యక్షుడు కొవ్వూరు నాని బాబు భారీ గజమాలతో ఆదిలక్ష్మికి ఘన స్వాగతం పలికారు త్వరలో జరగనున్న ఎన్నికల్లో వైఎస్సార్సీపీ విజయధంకా మోగించడం, జగనన్న మళ్లీ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయడం తథ్యమని దానికోసం మేమంతా సిద్ధమని తెలియజేశారు. కార్యక్రమంలో జడ్పిటిసి రొంగల పద్మావతి అప్పాజీ ఎంపీపీ సర్పంచ్ సత్తి వీరమణి రాజా, మండల అధ్యక్షుడు పోతుల ప్రసాద్(బుజ్జి) రెడ్డి, బలభద్రపురం దేవస్థానం చైర్మన్ ద్వారంపూడి వెంకటకృష్ణారెడ్డి ( మునుసుబు), ఎంపీటీసీలు పి వి వి సత్యనారాయణ రెడ్డి(పి.వి), అమ్మిరెడ్డి మండల యువజన విభాగ అధ్యక్షుడు కొవ్వూరి నాని, నియోజకవర్గ సోషల్ మీడియా కో కన్వీనర్ నేకూరి రాజు, వార్డ్ నెంబర్లు మరియు వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, పెద్ద ఎత్తున గ్రామ మహిళలు పాల్గొన్నారు.

# అమానుష్యం చెరువులో మగ పసికందు మృతి దేహం



ఎల్కతుర్తి ఏప్రిల్ 15 జన సముద్రం న్యూస్హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం గోపాల్పూర్ చెరువులో సోమవారం రోజున పసికందు మృతదేహం కలకలం రేపింది స్థానికులు తెలిపిన కథనం ప్రకారం రోజులు వయసునున్న మగ శిశువు మృతి దేహం చెరువు పక్కన కనిపించిందని బాధ్యులు ఎవరో కానీ ఆ దృశ్యం ప్రతి వ్యక్తిని కంటతడి పెట్టించింది ఎక్కడైనా వదిలేసి వెళ్లిన గాని ఎవరైనా పెంచుకుంటారు అనేటువంటి అభిప్రాయం ప్రజలు వ్యక్తం చేశారు మాటలు రాని ఆ పసికందు దేహం ఎన్నో ప్రశ్నలను ప్రజానీకానికి స్పందించింది ఘటన స్థలానికి పోలీసులు చేరుకొని విచారణ చేపడుతున్నట్లు అలాగే ఈ మృతి దేహాన్ని ఎంజీఎం కు తరలించినట్లు ఎస్సై రాజు కుమారు వివరాలు తెలిపారు

## శ్రీరామనవమికి భద్రాచలం వచ్చే భక్తులకు ఇబ్బందులు రాకుండా ఏర్పాట్లు చేస్తున్నట్లు దేవాదాయకమిషనర్ తెలిపారు




జన సముద్రం ఏప్రిల్ 15 బ్యూరో చీఫ్ ఉమ్మడి ఖమ్మం జిల్లా. సీతారామ చంద్రస్వామి వారి కళ్యాణ మహోత్సవాన్ని వీక్షించడానికి భద్రాచలానికి పెద్దఎత్తున భక్తులు తరలి వచ్చే అవకాశం ఉన్నందున భక్తులకు ఎలాంటి ఇబ్బంది రాకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు సమాచార పౌర సంబంధాల శాఖ, దేవాదాయశాఖ కమిషనర్ మంత్రి ప్రగడ. హనుమంతరావు తెలిపారు. సోమవారం భద్రాచలంలో శ్రీ సీతారామ చంద్ర స్వామి వారి కళ్యాణ మహోత్సవ వేడుకలు జరగనున్న మిథిలా స్టేడియంలో ఏర్పాట్లును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచంలో అత్యంత వైభవోపేతంగా ఎక్కడా లేని విధంగా సీతారాముల వారి కళ్యాణం జరిగేటువంటి పవిత్ర స్థలం మన భద్రాచలం పుణ్యక్షేత్రమని అన్నారు. ఈ క్షేత్రంలో కొన్ని దశాబ్దాల తరబడి సీతారాముల వారి కళ్యాణం ఆనవాయితీగా జరుగుతున్నదని తెలిపారు. కళ్యాణ మహోత్సవాన్ని ప్రత్యేకంగా కానీ పరోక్షంగా వీక్షించిన భక్తులకు ఎంతో పుణ్యం వస్తుందని వేదాల్లో చెప్పడం జరిగిందని అన్నారు. పెద్ద ఎత్తున భక్తులు తరలి వచ్చే అవకాశం ఉన్నందున పూర్తి స్థాయిలో భక్తులకు అన్ని రకాల ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. మంచినీరు, చలువ పందిళ్లు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. భక్తులు కళ్యాణ వేడుకలు వీక్షించేందుకు మొత్తం 24 సెక్టార్లు ఏర్పాటు తో పాటు ప్రతి సెక్టార్ లో ఎల్ ఈ డి టివిలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. కల్యాణ వేడుకలకు విచ్చేయు భక్తుల సౌకర్యార్థం https://bhadradritemple.telangana.gov.inలో అందుబా టులో ఉన్నాయని భక్తులు టికెట్లు కొనుగోలు చేసుకోవచ్చని అన్నారు. స్వామి వారి కళ్యాణ వేడుకలు వీక్షించి జన్మ జన్మల పుణ్యాన్ని పొందాలని భక్తులకు ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో ఐటిడిఎ పిఓ ప్రతిక్ జైన్, దేవస్థానం ఈ ఓ రమాదేవి, ఏఈఓలు రవీందర్, శ్రవణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. కనీసం ఈసారైనా సీతారాముల కళ్యాణం ఆదర్శ దంపతులైన సీతారాముల గోత్ర ప్రవరలతో కళ్యాణం జరిపించాలని భక్తులు కోరుతున్నారు.

# దొంగతనం కేసులో నిందితుడి అరెస్ట్

జనసముద్రం న్యూస్ గాంధారి గాంధారి మండల కేంద్రంలో గత వారం రోజుల కిందట సోయక్ పాషా ఇంటి నందు దొంగతనం జరిగిన విషయంలో జగిత్యాల జిల్లా మెట్పల్లి గ్రామానికి చెందిన నిందితుడు అయిన వల్లెపు కాశిరాం %వా/శీ% ఎల్లయ్య ను ఈరోజు ఉదయం బాన్స్ వాడ నందు అతని మామ ఇంటిలో ఉండగా అదుపులోకి తీసుకొని అతని వద్ద గల దొంగిలించిన సొమ్మును మరియు పల్సర్ బైక్ ను స్వాధీన పరుచుకొని నేరస్టుడైన కాశీరాం ను జ్యూడిషల్ రిమాండ్ కు పంపనైనది ఇతను పాత నేరస్తుడుగా గుర్తిస్తూ ఇంతకు ముందు కామారెడ్డి నిజామాబాదు జిల్లాలలో పలు పోలీస్ స్టేషన్ లలో కేసులు నమోదు అయినాయి మరియు %ూణ ఖవ్% నందు ఒక సంవత్సరం జైలు కి వెళ్లి వచ్చినాడు అని గాంధారి ఎస్సై ఆంజనేయులు తెలిపారు



# మండల కాంగ్రెస్ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శిగా వడ్లూరి నాగరాజు

చొప్పదండి(జనసముద్రం న్యూస్):చొప్పదండి మండల కాంగ్రెస్ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శిగా కొలిమికుంట గ్రామానికి చెందిన వడ్లూరి నాగరాజును ఎమ్మెల్యే మేడిపల్లి సత్యమన్న ఆదేశాల మేరకు ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు చిలుక సంజీవ్ తేది 15సోమవారము రోజున నియమించడం జరిగింది ఎమ్మెల్యే మేడిపల్లి సత్యమన్న చేతుల మీదుగా నియామక పత్రం నాగరాజు అందుకున్నారు.. తన నియామకానికి సహకరించిన మండల కాంగ్రెస్ నాయకులందరికీ పేరు పేరున కృతజ్ఞతలు తెలపడం జరిగింది. రాబోయే పార్లమెంటు ఎలక్షన్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కృషి చేస్తానని నాగరాజు తెలిపారు




## 18 నుంచి నవరస థియేటర్ ఆర్ట్స్ నట శిక్షణ శిబిరం

జనసముద్రం న్యూస్, ఆర్టీసీ కాంప్లెక్స్,విశాఖపట్నం,ఏప్రిల్15,నవరస థియేటర్స్ ఆర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నట శిక్షణ శిబిరం ఈనెల 18వ తేదీ నుంచి మొదలవుతున్నట్లు ఆ సంస్థ వ్యవస్థాపక కార్యదర్శి, నటుడు, దర్శకుడు పి.వి. రమణమూర్తి తెలిపారు. నట శిక్షణా శిబిరాల నిర్వహణలో అపార అనుభవం కలిగిన నవరసా థియేటర్ ఆర్ట్స్ ఈ వేసవిలో ప్రత్యేక కార్యశాల నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. రంగ సాయి నాటక గ్రంథాలయం సహాయ సహకారాలతో మూడు వారాలు పాటు ఈ శిక్షణా శిబిరం కొనసాగుతుందని ఆయన వివరించారు. బాల – బాలికలు, యువతి – యువకులు, స్త్రీ – పురుషులు ఎవరైనా ఈ కార్యశాలకు హాజరు కావచ్చునని ఆయన తెలియజేశారు. ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని టి.ఎస్.ఆర్ కాంప్లెక్స్ లో గల రంగ సాయి నాటక గ్రంథాలయంలో ఈ నట శిక్షణ శిబిరం కొనసాగుతుందని ఆయన వివరించారు. 2010లో మొదలు పెట్టిన నట శిక్షణ శిబిరాలు ఇప్పటి వరకు 14 నిర్వహించినట్లు ఆయన చెప్పారు. విశాఖ నగరంలోని హిందూ రీడింగ్ రూమ్, ఎండాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలశ్రీ ప్రకాష్ స్కూల్, ప్రభుత్వ బాలుర వసతి గృహం, ప్రభుత్వ బాలికల వసతి గృహం, రంగ సాయి నాటక గ్రంథాలయం, చోడవరం సమీపంలోని నర్సాపూర్ కస్తూరిభా విద్యాలయం లలో 13 శిబిరాలు నిర్వహించినట్లు ఆయన వివరించారు. శిక్షణ పొందిన బాల బాలికలు, యువతీ యువకులతో పలు నాటికలను ప్రదర్శించి ప్రేక్షకుల మన్ననలు కూడా పొందినట్లు ఆయన తెలిపారు. నెల రోజుల నట శిక్షణ శిబిరంలో పాల్గొన గోరే ఉత్సాహవంతులు 98484 61959 లేదా 86395 07458 నెంబర్ల కు ఫోన్ చేసి పేర్లు నమోదు చేసుకోవాలని పి.వి.రమణమూర్తి విజ్ఞప్తి చేశారు.

# ప్రతి గడపలోనూ ఆడబిడ్డలా పలకరింపు

## రాప్తాడు మండలం చిన్మయ నగర్ లో ప్రచారం చేసిన తోపుదుర్తి శైలజా రెడ్డి



జనసముద్రం న్యూస్, రాప్తాడు మండలం ఏప్రిల్ 15:సార్వత్రిక ఎన్నికల్లో హిందూపురం ఎంపీ అభ్యర్థిని బోయ శాంతమ్మ, రాప్తాడు ఎమ్మెల్యే అభ్యర్థి తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి గారిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని తోపుదుర్తి కుటుంబ సభ్యురాలు తోపుదుర్తి శైలజ రెడ్డి విజ్ఞప్తి చేశారు. సోమవారం రాప్తాడు మండలం చిన్మయనగర్ లో ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రతి ఇంటిలోనూ తమ ఆడబిడ్డలా తోపుదుర్తి శైలజా రెడ్డిని అక్కున



చేర్చుకున్నారు. ఆప్యాయంగా మాట్లాడారు. రాష్ట్రంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వచ్చిన తర్వాత చరిత్రలో ఎప్పుడు లేని విధంగా పేద బడుగు బలహీన వర్గాలు అభివృద్ధి చెందాయన్నారు. తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి ఎమ్మెల్యే అయిన తర్వాత రాప్తాడు నియోజకవర్గం పూర్తి ప్రశాంతంగా ఉందన్నారు. ఈ విషయాన్ని ప్రతిపక్ష పార్టీ చెందిన నాయకులు కార్యకర్తలు వారి కుటుంబ సభ్యులు అనేక సందర్భాల్లో చెప్పారని గుర్తు చేశారు. మళ్లీ అలాంటి పాలన రావాలంటే జగన్మోహన్ రెడ్డి గారు ముఖ్యమంత్రిగా, తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి ఎమ్మెల్యేగా గెలవాలని కోరారు. సార్వత్రిక ఎన్నికల్లో రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుపై వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో గంగుల భానుమతి , ఆర్టీసీ రీజినల్ చైర్మన్ మంజుల , మండల కన్వీనర్లు, ఎంపీపీలు, జడ్పీటీసీలు, వైస్ ఎంపీపీలు, ఎంపీటీసీలు, సర్పంచులు, చైర్మన్లు, డైరెక్టర్లు, గృహసారథులు, మండల నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు పాల్గొన్నారు.

# దొంగతనం కేసులో నిందితుడి అరెస్ట్

జనసముద్రం న్యూస్ గాంధారి గాంధారి మండల కేంద్రంలో గత వారం రోజుల కిందట సోయక్ పాషా ఇంటి నందు దొంగతనం జరిగిన విషయంలో జగిత్యాల జిల్లా మెట్పల్లి గ్రామానికి చెందిన నిందితుడు అయిన వల్లెపు కాశిరాం S/o ఎల్లయ్య ను సోమవారం ఉదయం బాన్స్ వాడ నందు అతని మామ ఇంటిలో ఉండగా అదుపులోకి తీసుకొని అతని వద్ద గల దొంగిలించిన సొమ్మును మరియు పల్సర్ బైక్ ను స్వాధీన పరుచుకొని నేరస్టుడైన కాశీరాం ను జ్యూడిషల్ రిమాండ్ కు పంపనైనది ఇతను పాత నేరస్తుడుగా గుర్తిస్తూ ఇంతకు ముందు కామారెడ్డి నిజామాబాదు జిల్లాలలో పలు పోలీస్ స్టేషన్ లలో కేసులు నమోదు అయినాయి మరియు PD act నందు ఒక సంవత్సరం జైలు కి వెళ్లి వచ్చినాడు అని గాంధారి ఎస్సై ఆంజనేయులు తెలిపారు



# అంతరంగంలో ఆగంతకులు అసూయ ద్వేషాలు

## ప్రగతికి ప్రతిబంధకాలు



జన సముద్రం జమ్మికుంట టౌన్ న్యూస్ ప్రతినిధి ఏప్రిల్ 15బీమనం జ్ఞాన జీవులం.మరో జన్మంటూ ఉంటే అందుకు సరిపడా పుణ్యం, పురుషార్థాలు కూడగట్టుకోవడానికి నిరంతరం పాకులాడే పోక చెక్కలం. పరువు మర్యాదల పంటలకు జీవం పోసే నిర్మలత్వపు నిటి బిందు(బా)వులం. కీర్తి, ప్రతిష్టల ఫలసాయాన్ని కూడగట్టేందుకు అహర్నిశల తపించే మహర్షులం. సహనం, శాంతాల చాటున మనుగడకై మహా ప్రయత్నంలో...ప్రేమాభిమానాల పటుత్వం, బింకాలను బలహీనపరచే ప్రేతాత్మలు అసూయ, ద్వేషాలు.నేటి కలికాలపు మనిషి నిప్పు లాంటి బతుకులను నిట్ట నిలువునా కుప్పకూల్చే గొప్ప శతృవులు... హత్తుకునే చిత్తశుద్ధి, ఆకట్టుకునే ఆత్మాభిమానాలను చిందర వందర చేసే మందరలు కూడా ఇవేనని చెప్పుకోక తప్పదు.ప్రక్కవాడి పచ్చని బ్రతుకును పక్కా ప్రణాళికతో చిక్కుల్లోకి నెట్టేయాలనే చిరిపి గుణం. ఎదుటి వాడి ఎదుగుదలను ఎలాగోలా తలకిందుల చేసేయాలనే తలకుమాసిన యోచనలో తలోవైపు చేరి మనిషి వివేకాన్ని విల విలలాడేలా చేసే సంఘ విద్రోహ శక్తులు కంటే బయానక గుణాలు..ఇలాంటి అవలక్షణాలకు ఆవాసమైన మన ఎదను సద్గుణాలతో చదును చేయడంలో విఫలమైతే... వినాశనం విశాల హృదయంతో ఆహ్వానం పలుకక తప్పదని... విధి కొలువైన మృధు హృదయాన సదాలోచనా సాధన మొదలైన మరు నిమిషాన, మధుర జీవన యానం మన పాదాక్రాంతమవుతుందని... కదలలేని స్థితిలో ఉన్న నా మదిలో... కళామతల్లి కొలువై చెబుతున్న కఠోర నిజం. ఇది నటన సూత్రధారికి నకళ్ళమైన నరుడి నవ జీవనానికి నివేదనం. జోగారావు గొర్లె. 7702966505. పలాస –కాశీబుగ్గ. శ్రీకాకుళం జిల్లా.

# గుడివాడ పట్టణంలో కొనసాగుతున్న టిడిపి అభ్యర్థి వెనుగండ్ల రాము పర్యటన



జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి సుబ్రహ్మణ్యం.ఏప్రిల్.15 గుడివాడ 34వ వార్డులో విస్తృతంగా పర్యటించిన రామునీలామహల్ రోడ్డులో రాముకు ఘన స్వాగతం పలికిన కూటమి పార్టీల నాయకులు, ప్రజానికం.మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, జనసేన ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, మున్సిపల్ మాజీ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావులతో కలిసి భారీ ర్యాలీగా వార్డులో బాబు ష్యూరిటి భవిష్యత్ కు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించిన రాముఇంటింటికి తిరుగుతూ ప్రజా సమస్యలు అడిగి తెలుసుకుంటు, సూపర్ సిక్స్ మేనిఫెస్టో అంశాలను ప్రజానీకానికి వివరిస్తున్న రాము.ప్రచారంలో భాగంగా 34వార్డు ప్రముఖులు మాతంగి కృష్ణ, ముదిలి రాంబాబు, రాము సమక్షంలో టిడిపిలో చేరిక కృష్ణ, రాంబాబులకు పార్టీ కండువాలు కప్పి టిడిపిలోకి ఆహ్వానించిన రాము.వీధి వీధినా మంగళ హారతులతో మహిళా సోదరీమణులు, పూలమాలలతో స్వాగతం పలికిన ప్రజానీకం. ప్రచారంలో భాగంగా భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించిన రాము. గుమ్మడికాయలతో రాముకు దిష్టి తీస్తూ, రాముకు స్వాగతం పలికిన మహిళా సోదరీమణులు. గుడివాడలో ప్రసిద్ధి చెందిన శ్రీ విజయ దుర్గ అమ్మవారి దేవస్థానంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించిన రాము.రాము – కూటమి పార్టీల నేతలను తమ ఇళ్ళలోకి ఆహ్వానిస్తూ వివిధ రూపాల్లో సత్కరిస్తూ, ఆత్మీయ ఆతిథ్యం ఇస్తున్న వార్డు పెద్దలు, అభిమానులు.వెనిగండ్ల రాము పాయింట్స్2019ఎన్నికల ప్రచారంలో లబ్ధిదారులు అందరికీ టిడ్కో ఇల్లు ఉచితంగా ఇస్తానని ప్రకటించారు, ఐదేళ్లు గడిచిన నేటి వరకు ఇవ్వలేదు. టిడ్కో ఇళ్ల ప్రారంభోత్సవానికి వచ్చినప్పుడు అంతర్గత రహదారులు నిర్మిస్తాం, దళితుల స్మశాన వాటికకు స్థలాన్ని సేకరిస్తాం , గుడివాడ అభివృద్ధికి నిధులు కేటాయిస్తున్నాం అని హామీలు ఇచ్చారు.సాక్షాత్తు సీఎం ఇచ్చిన హామీల్లో ఒక్కటంటే, ఒక్కటి కూడా నేటి వరకు ఆచరణలోకి రాలేదు.మళ్లీ మాయ మాటలు చెప్పడానికి , గుడివాడ వస్తున్నారు. చంద్రబాబు గుడివాడ నియోజకవర్గం పై ప్రత్యేక దృష్టి పెట్టారు, ఎన్నికల అనంతరం గుడివాడ అభివృద్ధికి ఆయన భరోసా ఇచ్చారు. రాష్ట్రంలోనే ఆదర్శవంతమైన నియోజకవర్గంగా గుడివాడను తీర్చి దిద్దుతానని ప్రజలకు హామీ



ఇస్తున్నా.అధికారంలోకి రాగానే తన దృష్టికి వచ్చిన అన్ని సమస్యలను బాధ్యత నాది.ఎన్నికల తర్వాత కూడా ప్రజలతో ప్రయాణిస్తూనే గుడివాడ అభివృద్ధి, సమస్యల పరిష్కారానికి రాజీ లేకుండా కృషి చేస్తాను.రాష్ట్రంలో తాగునీటి సమస్యపై ప్రభుత్వం దృష్టి పెట్టకపోవడంతో, నీటి ఎద్దడితో ప్రజలకు కష్టాలు. అయినా గుడివాడను, గంజాయి వాడగా మార్చారు, విచ్చలవిడి గంజాయి విక్రయాలతో, యువత పెడదారి పడుతున్నారని ఆవేదన. మన గుడివాడ అభివృద్ధి, భావితరాల భవిష్యత్తుకు మనమందరం చంద్రబాబుకు మద్దతుగా నిలవాలి. సైకిల్ గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యేగా నన్ను, గ్లాస్ గుర్తుకు ఓటు వేసి ఎంపీగా వల్లభనేని బాలశౌరిని గెలిపించాలని ప్రజలందరికీ శిరస్సు వంచి విజ్ఞప్తి చేస్తున్నా.రాము పర్యటనలో సీనియర్ టిడిపి నాయకులు గోర్జి సత్యనారాయణ,లింగం ప్రసాద్,నేరుసు చింతయ్య ,పట్టణ టిడిపి అధ్యక్షుడు దింట్యాల రాంబాబు, ప్రధాన కార్యదర్శిపోలాస ఉమ. 34వ టిడిపి నాయకులుబోరాడ మధుసూదన్ రావు,గంట అజయ్,శివకృష్ణ,ముడుల రాంబాబు,బొడ్డు లక్ష్మి,కళావతి,గుల్ల మధుబాబు,సునీల్,రంభ చక్రపాణి,అమ్ముల సురేంద్ర, బొంగు జితేంద్ర,. గుడివాడ టిడిపి నాయకులు రామదేని వేణుబాబు,అందుగుల్ల యేసు పాదం, గోకవరపు సునీల్,లింగం చిట్టిబాబు,ఆదిపండు ఆదినారాయణ,దేవాది నాగేశ్వరరావు,కంచర్ల సుధాకర్,వసంతవాడ దుర్గారావు,ఇబ్రహీం, గద్దం ప్రకాష్ దాస్,నిమ్మగడ్డ సత్యసాయి,సురగని సూరిబాబు,గుడివాడ జోన్స్,శెట్టిపోగు సైదులు ,మరీదు రాహుల్ ,మడక అరవింద్,కంచనపల్లి సుబ్రమణ్యం, శౌంఠి అయ్యప్ప,షణ్ముఖ,నెరసు బోసు,కదం శ్రీనివాసరావు,శౌంఠి రామకృష్ణ,జబీన్, మిక్కిలినేని రమేష్,పొట్లూరి కృష్ణారావు,కుందేటి ప్రసాద్,వర్రీ నాగరాజు,బలసాని భవాని,సొంటి అయ్యప్ప, నాగరాజు. జనసేన పార్టీ నాయకులు పోలంకి సారధి, బాబు,అర్జా కృష్ణ,కోనపరెడ్డి రామకృష్ణ, కొట్టే శివా, నల్లి భవాని,తోట ఏసుబాబు,సుధాకర్ గుడివాడ నియోజకవర్గ టిడిపి జనసేన ముఖ్య నాయకులు,తెలుగు మహిళ, తెలుగు యువత, టిఎన్ఎస్ఎఫ్, ఐ.టీడీపీ,టీడీపీ జనసేన అనుబంధ విభాగాల నేతలు,పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.



# భద్రాచలం గోదావరి నది స్నానం సీతారామచంద్రస్వామి దర్శనం అంబాసత్రంలో భోజనం సంతృప్తినిచ్చాయి

జనసముద్రం ఏప్రిల్ 15 బ్యూరో చీఫ్ ఉమ్మడి ఖమ్మం జిల్లా భద్రాచలం రామాలయం :క్రితం నెలలో నేను, మన మిత్రుడు బ్రహ్మేశ్వర రావు గారితో నా %ఝితీ% లో భద్రాచలం వెళ్ళాము. రామలయానికి ఎదురుగ హెూటల్ లో రూమ్స్ తీసుకున్నాము. అక్కడి నుండి చూస్తే రాముని గుడి రాత్రి పూట అబ్బుతం గా కనబడింది. మేము మూడు రోజులు భద్రాచలం లో ఉన్నాం. నిజం గా భద్రాచలం భూలోక స్వర్గమే. అంబ సత్రం లో భోజనం అమృతం. గోదావరి స్నానం ఆనంద కరం. %ఖు% లో ఉన్న బ్రహ్మేశ్వర రావు గారి అబ్బాయిలు %చీ=×% వైశ్య ట్రస్ట్ ద్వారా స్వామి వారికీ పది వాహనాలు బంగారు పూతతో చేయించారు. వాటిని చూసాం. అద్భుతం గా ఉన్నాయి. అప్పుడు రామదాసు జయంతి ఉత్సవాలు జరుగుతున్నాయి. అవి చూడడం మా అదృష్టం. ఇంత చక్కని యాత్రకి తీసుకు వెళ్లిన బ్రహ్మేశ్వర రావు గారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు రమణమూర్తి తెలియజేశారు.

# తమ రాజకీయ దాహం కోసం అమాయకులను బలి చేయుచున్నారు. బడేటి చంటి వెల్లడి



జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా టౌన్ రిపోర్టర్ ఏప్రిల్ 15ఉమ్మడి కూటమి అభ్యర్థి శ్రీ బడేటి రాధాకృష్ణయ్య (చంటి) గారి ఆధ్వర్యంలో 5 వ డివిజన్ టీచర్స్ కాలనీ,చెంచుల కాలనీ, కళావతి కాలనీ, నేతాజీ నగర్ లో నిర్వహిస్తున్న సంకల్ప యాత్రలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా అధికార ప్రతినిధి ఏలూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ శ్రీ రెడ్డి అప్పల నాయుడు గారు..తన రాజకీయ దాహం కోసం అమాయకులను బలి చేసేందుకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మళ్ళీ కొత్త డ్రామాకు తెర లేపారని కూటమి అభ్యర్థి బడేటి చంటి ఆరోపించారు.. ఏలూరు నియోజకవర్గంలో టిడిపి ఆధ్వర్యంలో చేపట్టిన ప్రజాసంకల్పయాత్ర లక్ష్యసాధన దిశగా కొనసాగుతుందన్నారు.. ఇందులో భాగంగా ఐదవ డివిజన్ పరిధిలోని ఐబీఎం చర్చి వద్ద నుండి సంకల్పయాత్రను ప్రారంభించారు.. ఈ సంకల్పయాత్రలో ముఖ్యఅతిథిగా రెడ్డి అప్పలనాయుడు పాల్గొన్నారు.. ఈ సందర్భంగా రెడ్డి అప్పలనాయుడు మీడియాతో మాట్లాడుతూ ఏలూరు నియోజకవర్గంలోని 5 వ డివిజన్లో ఐబిఎం చర్చి దగ్గర నుండి ఈ సంకల్ప యాత్ర ప్రారంభమై కళావతి కాలనీ, నేతాజీ నగర్, ఇస్సాకు కాలనీలో ఎన్నికల ప్రచారంలో భాగంగా కూటమి అభ్యర్థి బడేటి చంటి గారు ఈ సంకల్ప యాత్ర కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు.. ఈ డివిజన్లో ప్రజల నుండి విశేషమైన స్పందన వస్తుంది.. ఈ ఐదు సంవత్సరాలు మా రక్తాన్ని తాగారని, డ్రైనేజీ సమస్య విపరీతంగా ఉందన్నారు.. ఎక్కడ కూడా లైట్లు వీధి దీపాలు వేసిన దాఖలాలు లేవు.. కొంతమందికి ఏవో కుంటి సాకులు చెప్పి పెన్షన్లను అన్యాయంగా పీకి వేశారు.. ఎన్నికలు ఎప్పుడు వస్తాయో ఎప్పుడు జగన్మోహన్ రెడ్డిని ఇంటికి పంపించాలో అని ప్రజలంతా ఎదురుచూస్తున్నారన్నారు.. అలాగే భారీ మెజార్టీతో కూటమి అభ్యర్థిని గెలిపిస్తామని ప్రజలంతా



విన్నవిస్తున్నారు.. చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని ప్రజలంత భావిస్తున్నారు..ఈ డివిజన్లో విశేష స్పందన వస్తుంది.. మాకు కూడా చాలా ఆనందంగా ఉందన్నారు.. ఇక్కడ ఉన్న స్థానిక శాసనసభ్యులు, రాష్ట్ర ముఖ్యమంత్రి అనుసరిస్తున్న ప్రజా అణచివేతతో అందరూ విసుగు చెంది ఉన్నారు..ఇంటి పన్నులు, చెత్త పనులు, కరెంటు బిల్లులు పెంచి ప్రజల నడ్డి విరుస్తున్నారు.. ఇక్కడ ఎటువంటి ఉపాధి లేదు.. నిత్యవసరకులు ధరలు తీవ్రంగా పెరిగిపోయాయి.. నెలకివచ్చేసరికి అదనంగా నాలుగు అయిదు వేలు భారం పడుతుందని ప్రజలు మా వద్ద వాళ్ళ ఆవేదనను మాకు వ్యక్తం చేస్తున్నారు.. ఏలూరు నియోజకవర్గంలో కూటమి అభ్యర్థి బడేటి చంటి గారిని భారీ మెజారిటీతో గెలిపించాల్సిందిగా ఈ సందర్భంగా కోరుతున్నామని అన్నారు.. మే 13వ తేదీ ఎంతో దూరంలో లేదని వాళ్లు మన ఓటు దొంగిలించడానికి దొంగల్లాగా ఎదురు చూస్తున్నారని మళ్లీ మన ఇళ్లల్లో పడతారని తస్మాస్ జాగ్రత్తగా ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలియజేశారు.. మే 13వ తేదీన జరిగే ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓటు వేసి భారీ మెజారిటీతో కూటమి అభ్యర్థులను గెలిపించాల్సిందిగా కోరుతున్నామని అన్నారు.. ఈ కార్యక్రమంలో వివిధ హెూదాల్లో ఉన్న తెలుగుదేశం బిజెపి పార్టీల నాయకులతో పాటు జిల్లా లీగల్ సెల్ అధ్యక్షులు నిమ్మల జ్యోతి కుమార్, నగర ప్రధాన కార్యదర్శి సరిది రాజేష్ కావూరి వాణిశ్రీ, అధికార ప్రతినిధి అల్లు సాయిచరణ్, కార్యదర్శులు కందుకూరి ఈశ్వరరావు, ఎట్రించి ధర్మేంద్ర, బొత్స మధు, కుర్మా సరళ, కోశాధికారి పైడి లక్ష్మణరావు, మీడియా ఇంచార్జ్ జనసేన రవి,చిత్తరి శివ, కోలా శివ,ఫ్యాన్స్ ప్రెసిడెంట్ దోసపర్తి రాజు, నాయకులు రెడ్డి గౌరీ శంకర్, నూకల సాయి ప్రసాద్, బోండా రాము నాయుడు, బుద్ధా నాగేశ్వరరావు,రండీ దుర్గాప్రసాద్, వంశీ , అరవింద్,బెజవాడ నాగభూషణం,అగ్గాల శ్రీనివాస్, వాసు నాయుడు, పవన్,వీర మహిళలు కొసనం ప్రమీల, గాయత్రి,గుదే నాగమణి,గిడుతూరి పద్మ భారీ సంఖ్యలో జనసేన తెలుగుదేశం బిజేపీ పార్టీల నాయకులు కార్యకర్తలు వీర మహిళలు పాల్గొన్నారు..



# అశేష జన వాహిని మధ్య జ్యోతుల నెహ్రూ రోడ్ షో పాల్గొన్న జగ్గంపేట నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి తుమ్మలపల్లి రమేష్

గోకవరం. జన సముద్రం న్యూస్ .15తూర్పుగోదావరి జిల్లా గోకవరం ఏప్రిల్ 15: రేపు జరగబోయే సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో గోకవరం మండలంలో తెలుగుదేశం, జనసేన, బిజెపి ఉమ్మడి అభ్యర్థి జ్యోతుల నెహ్రూ చైతన్య రథంపై ఎన్నికల ప్రచారం ప్రారంభించగా ఈ కార్యక్రమంలో జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ పాల్గొని జ్యోతుల నెహ్రూ తో కలిసి ప్రజలను ఓట్ల అభ్యర్థించారు. ముందుగా కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం తంటికొండలో సోమవారం పూజలు జరిపించి, తిరుమలయపాలెం, గంగంపాలెం, ఠాగూర్ పాలెం గ్రామాలలో ప్రచారం ప్రారంభించారు. ఈ ప్రచారంలో జనం జాతరను తలపించే విధంగా రోడ్లన్నీ జనంమయం అయ్యాయి. గ్రామాల్లో ప్రతి వీధిలో నెహ్రూ రోడ్ షో చేసుకుంటూ ప్రతి ఒక్కరినీ ఓటు అభ్యర్థించడం జరిగింది. సైకిల్ గుర్తుతో పాటు, పార్లమెంట్ అభ్యర్థి తంగేళ్ల ఉదయ శ్రీనివాస్ కు గ్లాస్ గుర్తుకు ఓటు వేయాలని నెహ్రూ ప్రజలను కోరడం జరిగింది. చంద్రబాబు పవన్ కళ్యాణ్ నేతృత్వంలో రాబోయే ప్రభుత్వంలో అన్ని వర్గాలకు మేలు జరుగుతుందని రాష్ట్రం అభివృద్ధి సంక్షేమంతో ముందుకు వెళ్లాలంటే సైకిల్, గాజు గ్లాస్ గుర్తులకు ఓటేసి టిడిపి జనసేన బిజెపి ప్రభుత్వాన్ని గెలిపించుకుందామని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.